# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలిపేజీలో

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను ఆదుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే


సంపుటి:02 సంచిక:75 శనివారం నవంబర్ 02, 2024 పేజీలు :10 వెల:రూ 5/-

published from Ananthapuramu, Kadapa , Vijayawada, Circulated at AndhraPradesh & Telangana





# పత్రికా ప్రమాణాలేమిటో తెలుసా..?

పది రూపాయలకు ఫోటో వేస్తే
అది సరి అవుతుందా..
నీ ఫైల్ లో ఉన్నవి మాత్రమే
పత్రిక లా...
నీ ఆడంబరాలు రాస్తేనే
పత్రికా...
నీకు అనుకూలం అయితే
గొప్పది...
నీ బండారం బైట పెడితే
కంప్యూటర్ పేపరా...
ఓరి అజ్ఞాని ఏదయినా
కంప్యూటర్ లోనే అయ్యేది..
ఐలాపురం పక్కన బడ్డి
కొట్టులో ఉండదు..

చింత చెట్టుకు కాయలు
కాసినట్టు
కాదు..
పత్రికా
నడపడం
అంటే రామోజీని అడిగావ..
లక్షకోట్లు ఉన్నాయన్న జగన్
జంకు తున్నాడు పత్రికా
నిర్వహణలో
స్వాతంత్ర్యములో పోరాడినవే
పడిపోయాయి..
నీవేమి చేసావో తెలిస్తే
చస్తున్నావ్..
నీ గబ్బుపనులు తెలియవని
మహిళా అభ్యుదయ
వాడివయ్యావ్...
నీవైతే సాటి మహిళ పట్ల
చులకన గా ఉండొచ్చు..
నీ మెడకు ఉచ్చు బిగిస్తుంటే
నీకు వారి అండకావాలి..
నీకొక న్యాయం.. వారికొక
న్యాయమా..
పాడుపనులు చేస్తూ పత్రిక లపై
పాడుకూతలేల..
ప్రెస్ క్లబ్ కు గోడలు
కట్టించావ..
మరి అక్కడ గబ్బుపట్టింది వెళ్లి
కడుగుతావా..
కోట్లు బకాయిలు న్నాయి
చెల్లిస్తావా మరి..
కానీ పనులు చేస్తూ లోకల్
నాన్ లోకలేమిటీ..
బెజవాడ మీ అబ్బ జాగీరా..
ఎందుకురా అయ్యా బెజవాడ
పరువు తీస్తున్నారు...
బుద్ధిగా మసులుకో శభాష్
అంటారు...
బడాయికి పోతే తప్పవు
తిప్పలు...


(రామమోహన్ రెడ్డి ,సంపాదకులు)


పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పారు ఆనాటి పెద్దలు.ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాదకులనూ హెచ్చరించిన యోధులున్నారు.ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయతీగా, నిర్భీతిగా ఉండాలని కోరిన పాత్రికేయుడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్పువాని కంటే తక్కువ వాడురా" అని కుండ బద్దలుగొట్టినట్లు చెప్పడం నార్లవారికే చెల్లింది. “ఏ ఎండకు ఆ గొడుగు పట్ట నేర్చినవాడు ఏమైనా కావచ్చునేమో కానీ, నిజమైన ఎడిటర్ కానేకాడు.” అని నిష్కర్షగా చెప్పేవారు నార్ల. మరి ఇంతటి ప్రామాణికం ఉన్న పత్రికా వ్యవస్థ పనికిమాలిన అక్షర జ్ఞానం లేని అవివేకులు అవాకులు చవాకులు పేలుతున్నారంటే సమాజంలో రోజు రోజుకు దిగజారి పోతున్న విలువలే కారణమని చెప్పాలి.వర్తమానం లో మనిషి సుఖవంతమైన జీవితాన్ని కొనసాగించడానికి అవకాశాలు ఉన్న అనేక అడ్డదారులు తొక్కుతాడు.ఆ మనిషికి ఆ రంగంలో అనుభవం లేకపోయినా అసలు ఆ రంగం గురించి కనీస అవగాహన లేకపోయినా అందులో తానే అందలమెక్కి అటాడాలన్న అతని అవివేకం అనాలోచిత నిర్ణయాలు అనేక రకాల విమర్శలకు దారితీస్తుంది.


మిగతా 2లో





# తప్పు చేసినవారిని వదిలిపెట్టను


2


## వైసీపీ నేతలు హద్దులు దాటారు

### ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభించిన చంద్రబాబు



దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో సీఎం చంద్రబాబు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు. మహిళా లబ్ధిదారు ఇంటికి వెళ్లి ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేసిన చంద్రబాబు స్వయంగా స్టవ్ వెలిగించి టీ చేసి తయారు చేశారు. తర్వాత మంత్రులతో కలిసి తాగారు. చంద్రబాబు వెంట రామ్మోహన్‌నాయుడు, నాదెండ్ల మనోహర్ తదితరులు ఉన్నారు.

# గత ప్రభుత్వం దోచుకుంది దాచుకుంది





## సనాతన ధర్మం కోసం చనిపోయే వరకు పోరాడుతా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు

ద్వారకా తిరుమల మండల ఐ ఎస్ జగన్నాథ పురంలో ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.గత ప్రభుత్వం దోచుకుంది దాచుకుందని ఆయన అన్నారు.దీపం పథకం లో సంవత్సరానికి ముడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తామనీ హామీ ఇచ్చాం ఇప్పుడు అమలు చేస్తున్నాం..గత ప్రభుత్వం కంటే పరిపాలన బాగా చేసి చూపిస్తున్నా ఆయన అన్నారు.


మిగతా 2లో


# రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆస్తులకు రక్షణ


2


# అభివృద్ధి చెందిన దేశంగా భారత్ : మోదీ



గుజరాత్:దేశ ప్రగతికి అడ్డుగోడలా ఉందనే ఆర్టికల్ 370ని తొలగించామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక భాషల అభివృద్ధికి కేంద్రం అండగా ఉంటుందని వెల్లడించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు బయటి, లోపలి శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్ దేశ వికాసానికి దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఏటా ఎన్నికల వల్ల దేశ ప్రగతి కుంటుపడుతోందని వ్యాఖ్యానించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని కేవడియాలో ఐక్యతా విగ్రహం వద్ద ఆయన నివాళులర్పించారు. ఈ క్రమంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.గత 70 ఏళ్లుగా బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పేరును జపించే వారు దాన్ని చాలా సార్లు అవమానించారని ప్రధాని మోదీ ఆరోపించారు. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని కొనియా డారు.


మిగతా 2లో

ప్రజాభూమి

## త్వరలో తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి: ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

త్వరలో తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి రానున్నాడని.. అది కూడా డిసెంబర్‌లోపే వస్తాడంటూ బీజేపీ శాసన సభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు. ఏడు నెలల నుంచి తెలంగాణ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదంటూ మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కేరళ వెళ్లినా కూడా రేవంత్ రెడ్డికి ప్రియాంక గాంధీ సైతం అపాయింట్మెంట్ ఇవ్వలేదని.. దూరం నుంచి చూసి వచ్చారని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఏకపక్ష ధోరణిని కాంగ్రెస్ సీనియర్ మంత్రులు ఒప్పుకోవడం లేదని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. తాను రీసెర్చ్ చేస్తేనే మాట్లాడుతానని.. ఊరికే మాట్లాడనంటూ చెప్పుకొచ్చారు. అయితే.. 2025 సంవత్సరంలో జూన్ నుంచి డిసెంబర్‌లోపు తెలంగాణలో కొత్త ముఖ్యమంత్రి వస్తాడని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పుకొచ్చారు.

# పత్రికా ప్రమాణాలేమిటో తెలుసా..?

మొదటిపేజీ తరువాయి

ఇక్కడే అసలు సమస్య మొదలవుతుంది.అంటే ఓ మనిషి అపర మేధావి అనే భ్రమలో ఉండి తనకు అడ్డురారె వని అనుకుంటూ తన పాడుపనులు చేస్తూ తన తప్పుల్ని కప్పిపుచ్చుకునేందుకే ఓ పదిరూపాయిలు ముష్టి వేసి ఇతగాడి ముష్టి వేశాలు బైటికి రాకుండా చేసుకుంటూ పోతూ ఉంటారు.

అయితే ఇక్కడ శ్రీకృష్ణ భగవానుడు ఇలా అంటాడు...

" కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన |మా కర్మఫలహేతుర్భూః మా తే సంగో౽స్త్వకర్మణి || "సృష్టికి మాత్రమే తెలుసు " సరి అయిన లెక్కలు " కట్టడం !జన్మజన్మల లెక్కల ప్రకారం రావల్సింది అంతా వచ్చే తీరుతుంది !జన్మజన్మల లెక్కల ప్రకారం పోవల్సిందంతా పోయే తీరుతుంది !" కర్మఫలాసక్తి " ఉంటే ...ఫల ' సిద్ధి ', ' అసిద్ధు 'ల పట్ల రాగద్వేషాలను కలిగించి ...కర్మాచరణ పూర్తి సామర్థ్యంతో నిర్వహించబడదు. కర్మలు చెయ్యడం మాని అకర్ముడిగా మారిపోతే ...భవిష్యత్తుకు పునాది వేసే వర్తమానాన్ని వ్యర్థం చేస్తే ...భవిష్యత్తును సంపూర్ణంగా నష్టపోతాం. కనుక మనం కర్మలను చేస్తూనే ఉండాలి.అకర్ములుగా ఎన్నటికీ కారాదు.దేనినైతే మనం "ధర్మం" అనుకుంటున్నామో ఆ ధర్మం నిర్వర్తిస్తూనే ఉండాలి.ఆ రకమైన ధర్మ కర్మలు చేస్తూనే ఉండాలని చెప్పారు శ్రీకృష్ణ భగవానుడు. ఇక్కడ ఆ ధర్మం అని ఉంది.

కానీ ఈ అజ్ఞానులు 'ఆ' "అ" కు తేడా తెలియదు తెలుసుకునే పరిజ్ఞానం జ్ఞానం లేకపోయి అధర్మం చేయమని ఆయనే చెప్పాడు అని అదే ధోరణిలో ఉంటూ జీవితాన్ని కొనసాగిస్తుంటారు. అరే బాబు గీతలో చెప్పింది ఆ ధర్మము అన్నారు.కాబట్టి ఆ ధర్మాన్ని పాటించి నా కర్మ నేను చేయక తప్పదు...ఈ కర్మలో ఏది వచ్చినా అనుభవించక తప్పదు అని కొంత నీతి మరీ సత్యహరిచ్చంద్రుని అంత కాకుండా ఉంటూ ఉంటే ఈ అజ్ఞానుల అజ్ఞానపు పనులు ఒక్కొక్కటి బైటికి రావడం మొదలైతే జీర్ణించుకోలేక ఇక ఏ దారి ఎటు పోతుందో తెలియక అడ్డదారులు ఉన్నాయని వెతుకులాట మొదలు పెడతారు. ఈ వెతుకులాటలో స్వాతంత్ర్యము ముందు ఇది చేసా అది చేసా ...నాది ఈ ఊరు నేను లోకల్ నీవు నాన్ లోకల్ అంటూ ఉత్తుత్తి ప్రగల్భాలు పలుకుతూ చెట్టుపేరు చెప్పి చింతకాయలు అమ్ముకున్నట్లు చిడతలు వాయించుకుంటూ ఉంటారు.అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా |చక్షురున్మీలితం యేన తస్మై శ్రీగురవే నమః ||అజ్ఞానం అనే అంధకారము నుండి, ఆ చీకటితో మూసుకుపోయిన ఆ గుడ్డివాని ఆ కళ్ళని, జ్ఞానం అనే కాటుక లేదా లేపనముచే, సరియైన మార్గదర్శకుడై జ్ఞానం దిశగా నడిపేటటువంటి వానిని అట్టి గురువుకై నమస్కరించుచున్నాను. అని ఆనాల్సిన దారిద్య్రంలో ఉన్నామనే ఆవేదన కలుగుతోంది. ఎందుకంటే ...గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికి ఒక సామెత ఉంది...ఒక కాలులేని కుంటివాడు ఒక చెట్టు కింద పడుకుని ప్రక్కన ఒక గొడ్డలి పెట్టుకుని వాని అవిటి తనం కానరాకుండా ఓ నల్లటి దుప్పటి కప్పుకుని దారిలో వచ్చే పోయే వారిని నేను లేస్తే మనిషి ని కాదంటూ బెదిరిస్తూ ఉంటుంటే ఒక రోజు తెనాలి రామకృష్ణుడు లాంటి అతితెలివి వాడు దగ్గరకు వెళ్లి లెగు చూద్దాం అంటే వాడి వెళ్లిన వాడి కాళ్ళు పట్టుకుని తన గోడు వెల్లబోసుకుని మూసుక కూర్చున్నాడని చెబుతూ ఉంటారు ఇప్పటికి.

అలా ఇక్కడ కొంతమంది మేధావులమని తమకే తామే ఓ బోర్డ్ మెడలో తగిలించుకుని తమ జీవితంలో ఎన్నో దురదృష్టకర సంఘటనలు ఉన్నా చింత చచ్చిన పులుపు చావలేదన్న చందానా నేను లేస్తే మనిషిని కాదంటే ఇప్పుడు కుదరదు గా... నేను ప్రెస్ క్లబ్ గోడలు కట్టించాను.. నాకు ప్రెస్ అంతా తెలుసు అని అంటే అదే ప్రెస్ క్లబ్ ఇప్పుడు కోట్ల రూపాయల అద్దె చెల్లించలేక చతికిల బడి చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. నీవెన్ని చందాలు వేసినా చచ్చే దానిని కాపడలేవు. నీకసలే చందాలు రాక నానా అగచాట్లు బడుతూ పిలవని పేరంటానికీ వెళ్లి ఓ ఫోటో తెచ్చి ఓ పది రూపాయలు ఇచ్చి ఓ పత్రిక లో వేయించుకుని నాయంత మొనగాడు ఈ యావత్ భారతావనిలో లేదని ఫైల్స్ మోసుకుని పోయి పదవి ఇవ్వండి అంటే పార్టీలో ఉన్నవారికే దిక్కులేదు నీకు పదవా అంటే పుసుక్కున వచ్చి పెద్ద పెద్ద మాటలు అంటే పరువు పోతుందే తప్ప ఇంకేమి ఉండదు. బహిరంగంగా విమర్శలు వెల్లువెత్తుతుంటే నీ ప్రక్కన ఉండి నీతో తానా తందాన అనే వారే నీ తప్పులు ఉన్నవి లేనివి చెబుతుంటే అవి ఖండించి ఆ తప్పుడు వారిని దండించి దారిలో ఉంచలేక ఉత్తరకుమారుడి ప్రగల్భాలు పలికితే ఎలా కుదురుతుంది.ఓహో అతగాడిని దండిస్తే ఇంకా దరిద్రాలు ఎన్నో బైటికి వస్తాయని భయం కాబోలు అనుకోవడం మరి. ఓ పత్రికా అంటే ప్రింట్ అయితే నే కాదు ప్రభుత్వ అనుమతులు తీసుకుని విలువలు పాటిస్తూ ఓ ప్రామాణికంగా ఉండటం జరుగుతుంది. ఏ పత్రిక అయినా కంప్యూటర్ లోనే తయారు చేయబడి మిషన్ లో ప్రింట్ అవుతుంది.చందాలు తీసుకుని చీటీలు ఇచ్చి ఇవ్వనంత చులువుగా పత్రిక తయారు అవ్వదు.ఏదయినా రూపాయి పెడితేనే ఓ రూపం వస్తుంది.పత్రికా దిగ్గజం రామోజీ కూడా పిడిఎఫ్ లు చేసి ఆన్లైన్ ద్వారా డిజిటల్ చేసేందుకు పునాది వేశారు. లక్ష కోట్లు దోచుకున్నాడు అని ఆరోపణలు ఎదుర్కొంటూ ముఖ్యమంత్రి అయ్యి ఇప్పుడు ఓ పార్టీ అధినేతగా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని అడిగితే చెబుతారు పత్రికా నిర్వహణ అంటే ఏమిటో.నీ దగ్గరికి వచ్చి పదిరూపాయిల ముష్టి వేస్తే ఫోటో వేసే పత్రిక అసలు యజమానిని అడిగితే అతను ఎన్ని నిద్రలు లేని రాత్రులు గడుపుతున్నారో అర్థమవుతుంది. నీ చేష్టలుడిగి న పనులకు సలామ్ కొడితే ఓకే లేదంటే కారుకూతలు కూయొ చ్చా. అది మీ సంస్కారం. పత్రిక నడపడం అంటే పువ్వులు పడతాయి రాళ్లు పడతాయి... కొంతమంది ముష్టి మాటలు ఉంటాయి. పళ్ళున్న చెట్టుకే రాళ్ళ దెబ్బలన్న సామెత మరిస్తే ఎలా.. కంప్యూటర్ లో తయారయ్యేదానికే ఇంత తడబాటు ఉంటే ఇక ప్రజ లోకి పత్రిక వస్తే మీ పరిస్థితి ఎలా ఉంటుందో మరి ఆలోచన చేస్తేనే ఏదోలా ఉంటుంది. చూద్దాం మీలాంటి వారి కోసమైనా మరిన్ని పత్రికలు మనుగడ లోకి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం .

# తప్పు చేసినవారిని వదిలిపెట్టను

ప్రజాభూమిప్రతినిధి,ఈదుపురం

మహిళలు అన్ని వేళలా ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజలు గెలవాలని, రాష్ట్రం నిలవాలని చెప్పిన విషయం తనకు గుర్తుందని తెలిపారు. కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు తననకు తెలుసని, దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చానని అన్నారు. గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తామని, సిలిండర్‌కు డబ్బు కట్టే పని లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నానని హామీ ఇచ్చారు. 64 లక్షల మందికి పింఛను ఇస్తున్న ప్రభుత్వం తమదని, అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నామని తెలిపారు. ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నామని, ప్రభుత్వం వద్ద డబ్బు లేదని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉన్నామని, పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చని అన్నారు. పింఛను ఎవరు ఆపినా నిలదీయండని, అది మీ హక్కు. పింఛను డబ్బును ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించామని గుర్తు చేశారు. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తామని మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తామని హామీ ఇచ్చారు. దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో సీఎం చంద్రబాబు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రజా వేదికలో మాట్లాడారు. వైఎస్సార్సీపీ హయాంలో సభలకు ప్రజలను బలవంతంగా తరలించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. వైఎస్సార్సీపీ నేతలు ప్రజాస్వామ్య హద్దులు దాటి ఇబ్బంది పెట్టారని, బాధ్యత గల ప్రజాప్రతినిధినని, తప్పు చేసిన వారిని వదిలి పెట్టనని అన్నారు. రాజకీయ కక్షసాధింపులకు పోనని తెలిపారు. నాయకుడు అంటే ప్రజల మనసుల్లో అభిమానం ఉండాలని, తనను అరెస్టు చేశాక తెలుగు ప్రజలంతా స్పందించారని, మొన్నటి ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు రాజీలేని పోరాటం చేశారని, అందరం కలిసి రాష్ట్రాన్ని కాపాడుకున్నామని అన్నారు.ఉచితంగా ఇసుక ఇస్తున్న ఏకైక ప్రభుత్వమని, ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు కింద అరెస్టు చేస్తామని సీఎం హెచ్చరించారు. తమ హయాంలో నాసిరకం మద్యం ఉండదని, బెల్టు షాపులు ఉండవని, బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తానని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

పోలవరం కోసం రూ.990 కోట్లతో కొంత్త డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నామని, ఫేజ్-1 కింద కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందని తెలిపారు. అమరావతిని మళ్లీ గాడిలో పెట్టామని, కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించిందని అన్నారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభి వృద్ధి చేస్తున్నామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని హామీ ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పటికే రెండు, మూడు సమావే శాలు జరిగాయని తెలిపారు. కేంద్రం డబ్బులు కూడా ఇచ్చిందని, రెండో ఫర్నేస్‌లో ఆపరేషన్ ప్రారంభమైందని వెల్లడించారు. విశాఖ రైల్వే జోన్‌కు లైన్ క్లియర్ చేశామని, రేపో ఎల్లుండో భూమి పూజ చేస్తామన్నారు టెక్కలి లేదా పలాసలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తామని, మూలపేటలో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి చెందిన దేశంగా భారత్

మొదటిపేజీ తరువాయి

స్వాతంత్ర్యం వచ్చిన 70ఏళ్ల తర్వాత మొదటిసారిగా జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి భారత రాజ్యాంగంపై ప్రమాణం చేశారని పేర్కొన్నారు. ఈ దృశ్యం భారత రాజ్యాంగ నిర్మాతలకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు.'అర్బన్ నక్సల్స్ ముసుగును తొలగించాలి'"'ఒకే దేశం- ఒకే గుర్తింపు' అయిన ఆధార్ గురించి ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అలాగే గతంలో ఉన్న అనేక పన్ను వ్యవస్థలను రద్దు చేసి 'వన్ నేషన్- వన్ ట్యాక్స్ సిస్టమ్' ను తీసుకొచ్చాం. అలాగే విద్యుత్ రంగాన్ని బలోపేతం చేశాం. 'వన్ నేషన్- వన్ హెల్త్ ఇన్సూరెన్స్' సదుపాయాన్ని ప్రవేశపెట్టాం. ఈసారి జాతీయ ఐక్యతా దినోత్సవం అద్భుతమైన యాదృచ్ఛికతను తెచ్చిపెట్టింది. దీపావళి పండుగ రోజే ఐక్యతా దినోత్సవం పండగను జరుపుకుంటున్నాం. కులాల ప్రాతిపదికన దేశాన్ని విభజించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. దేశ అభివృద్ధి వ్యతిరేకంగా వారు పనిచేస్తున్నారు. నక్సలిజం అడవుల్లో నశించి, అర్బన్‌లో పుట్టుకొస్తోంది. అర్బన్ నక్సల్స్‌ను గుర్తించి వారి ముసుగును తొలగించాలి" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున 'జాతీయ ఐక్యతా దినం' పేరుతో కేంద్ర ప్రభుత్వం ఏటా వేడుకలు నిర్వహిస్తోంది. గుజరాత్‌లోని కేవడియాలో జరిగిన ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. పటేల్ భారీ విగ్రహాన్ని సందర్శించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్ నిర్వహించారు. ఇందులో సైనిక బలగాలు చేసిన విన్యాసాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.9 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి చెందిన పోలీసులు, నాలుగు కేంద్ర సాయుధ పోలీసు దళాలు, ఎన్‌సీసీ బృందం ఈ పరేడ్‌లో మార్చ్ చేశారు. సీఆర్ పీఎఫ్ మహిళ, పురుష సిబ్బంది బైక్‌లతో చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ విన్యాసాలను ప్రధాని ప్రత్యక్షంగా వీక్షించి సాయుధ దళాలకు సెల్యూట్ చేశారు. అంతకుముందు పటేల్ విగ్రహంపై భారత వాయుసేనకు చెందిన సూర్యకిరణ్ ఏరోబాటిక్ బృందం పూలవర్షం కురిపించింది.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, పలువురు కేంద్ర మంత్రులు పటేల్ చౌక్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ క్రమంలో సర్దార్ పటేల్ సేవలను గుర్తు చేసుకున్నారు. "దేశ ఏకీకరణకు బాటలు వేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులు! సర్దార్ పటేల్ గొప్ప దేశభక్తుడు, దేశ నిర్మాత. ఆయన ఆశయాలను మనం స్ఫూర్తిగా తీసుకుని దేశ నిర్మాణం కోసం అవిశ్రాంతంగా పని చేయాలి." అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఎక్స్ లో పోస్టు చేశారు.

# గత ప్రభుత్వం దోచుకుంది దాచుకుంది



మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో ఎర్ర కండువా వేసుకుని ఎన్డీయే కూటమి అధికారంలోకి 14సంవత్సరాల క్రితం ఐఎ స్ జగన్నాథ పురంలో లక్ష్మీ నరసింహ స్వామి వారినీ దర్శించు కొని దీక్ష చేపట్టా నా నీ ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలకోసం స్వామీ వారి ఆలయంలో దీపం వెలిగించా ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామల వెలుగొందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఆ స్వామి వారు అంటే నాకు ఎంతో నమ్మకం..స్వామి వారి ఆశీస్సుల వల్ల మళ్ళీ విజయం సాధించా అని అన్నారు.గుడి అభివృద్ధికి నాలుగు న్నర కొట్లు కేటాయిస్తాం..తిరుమలతిరుపతి ఎంత శక్తి వంత మైందో లక్ష్మి నరసింహా స్వామి వారి ఆలయం అంత శక్తి వంతమైనది.ఆలయం పర్యాటక రంగంగా అభివృద్ది చేస్తాం.గత ఐదు సంవతసరాల నుంచి రోడ్లు అద్వానంగానే ఉన్నాయని ఆయన అన్నారు.ఈ రోడ్ల లో ప్రయాణం చెయ్యాలంటే వెన్నుపూస కదులుతోంది..ప్రతీ సంవత్సరం ఒక మెగా డిఎస్సీ ప్రవేశ పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.చింత సచ్చిన పులుపు చావలేదు అన్న చందాన తయారైంది వైసిపి పరిస్థితి అని ఆయన విమర్శించారు.వైసిపి సోషల్ మీడియాలో మాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు.స్వామి మీద ఆన మీ సంగతి తెలుస్తా పదకొండు సీట్లు వచ్చిన పులుపు చావలేదు మీ తాట తీస్తా అని హెచ్చరించారు.ఆడబిడ్డల మాన ప్రాణాలకు ఏ మాత్రం తేడా వస్తే చూస్తూ ఊరుకోము అన్నారు.ఎవరు తప్పులు చేసిన టైం తో సహా డిజిటల్ గా రికార్డ్ చెయ్యాలి .జగన్ సొంత సోదరి అదనంగా సెక్యూరిటీ అడిగింది .. మీకు ప్రభుత్వం అండగా ఉండి రక్షణ కల్పిస్తాం ఆయన అన్నారు.రాష్ట్రం లో కుల,మత ఘర్షణలు తీసుకువస్తే మీ సంగతి తెలుస్తాం.ప్రభుత్వ పాఠాలు హాస్టల్స్ లో ఆడబిడ్డల మాన ప్రాణాలకు బాధ్యత ప్రభుత్వ అదికారులదే అన్నారు.వైసిపి నేతలు ఏమీ మాట్లాతున్నారో అన్ని మాదగ్గర ఉన్నాయి.. త్వరలో యాక్షన్ తీసుకుంటాం..11 సీట్లు వస్తే ఈ వి ఏం ల మోసం అంటూ ప్రచారం చేస్తున్నారు. పోలీస్ అదికారులు మెతగ్గా అన్నారు ఎన్ని సార్లు చెప్పినా మారడం లేదు.మీ పై యాక్షన్ కూడా ఉంటుంది అని ఆయన హెచ్చరించారు.లక్ష్మి నరసింహా స్వామి ఆలయం కొండను తవ్వేశారు.. ఆ మట్టి ఎవ్వరు త్రవ్వారో నివేదక ఇవ్వాలని ఆయన అన్నారు.వైసిపి ప్రభుత్వంలో మానవ వనరులను దోచేశారు.అన్ని మతాలను గౌరవ వించే ఈ భూమి పై సనాతన ధర్మం పై విమర్శలు చెస్తున్నారు.ఆలయాలలో మహిళ కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఎర్పాటు చెయ్యాలి .అన్ని మతాలను గౌరవిస్తా నా మతాన్ని ఆరాదిస్తా నేను ఏమైనా మాట్లాడితే హిందూ వాది అని ముద్ర వేస్తున్నారు..హైందవ ధర్మం, సనాతన ధర్మం పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే సీరియస్ యాక్షన్ ఉంటుంది..సనాతన ధర్మాన్ని కాపాడటం కోసం జనసేన నారసింహ వారాహి గళం విభాగాన్ని ప్రారంభిస్తాం..నేను ఆరాధించే శనాతన ధర్మం కోసం నేను చనిపోయే వరకు పోరాడుతామని ఆయన అన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆస్తులకు రక్షణ

**దేవాదాయ ఆస్తులను కాపాడేందుకు వక్ఫ్ ఆస్తుల రక్షణ తరహాలో కార్యాచరణ చేపట్టే యోచన**

**సుమారు 60 వేల ఎకరాల మేర ఎండోమెంట్స్ ఆస్తులు అన్యాక్రాంతం, ఆక్రమణ**

**ఐ.ఎస్.జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆస్తులకు రక్షణ దేవాదాయ శాఖ కమిషనర్, ఏలూరు జిల్లా అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశా నిర్దేశం**



ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు

రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలకు, ధర్మ సత్రాలకు ఉన్న ఆస్తులను రక్షించే బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. దేవాదాయశాఖ పరిధిలోకి వచ్చే ప్రతి ఆస్తి రికార్డునీ పరిశీలించి, సదరు ఆస్తుల పరిరక్షణకు తగిన కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. సుమారుగా 60 వేల ఎకరాల మేర ఎండోమెంట్స్ ఆస్తులు అన్యాక్రాంతం కావడమో, ఆక్రమణకు గురి కావడమో జరిగిందని తెలుస్తోందన్నారు. అన్యాక్రాంతమైనవీ, ఆక్రమణల్లో ఉన్నవీ గుర్తించి జాబితా సిద్ధం చేసి, చట్టప్రకారం వాటిని కాపాడాలని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తుల రక్షణ తరహాలోనే దేవాదాయ శాఖ ఆస్తులను కాపాడేందుకు ఒక కార్యాచరణ చేపట్టే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఏలూరు జిల్లా ఐ.ఎస్.జగన్నాథపురంలో దీపం 2 పథకం ప్రారంభానికి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించు కున్నారు. అర్చకులు, అధికారులు, ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఆలయంలో జరుగుతున్న సుదర్శన నరసింహ ధన్వంతరి గరుడ ఆంజనేయ సుబ్రమణ్య అనంత హోమంలో ఉప ముఖ్యమంత్రివర్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ కొమ్మి శివప్రతాప్, జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డిలతో సమావేశమయ్యారు.

కొండ తవ్వకానికి అనుమతులు ఉన్నాయా?ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ అధికారులతో మాట్లాడుతూ ఐ.ఎస్.జగన్నాథపురంలోని ఆలయానికి 50 ఎకరాల వరకూ భూములు ఉన్నాయి... వాటి రక్షణకు ఏ చర్యలు తీసుకున్నారో తెలియచేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఉన్న కొండ తవ్వకాలు చేపట్టడంపై వివరణ అడిగారు. ఇక్కడ తవ్వకాలు చేసిన గ్రావెల్ ఏ విధంగా వినియోగించారు, తవ్వకానికి అనుమతులు ఉన్నాయా, ఉంటే నిర్దేశించిన ప్రాంతంలోనే తవ్వకాలు చేశారా? పరిధులు దాటి తవ్వారా అనేది విచారించాలని ఆదేశించారు. అటవీ, దేవాదాయ భూముల్లో కూడా ఏమైనా తవ్వకాలు చేపట్టారా అనేది కూడా పరిశీలన చేయాలని... ఇందుకోసం సంబంధిత శాఖలన్నీ కలసి విచారణ చేయాలని స్పష్టం చేశారు. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆస్తుల రక్షణపై దృష్టిపెట్టాలని, ఆక్రమణలో ఉన్నవెన్ని, అన్యాక్రాంతమైనవి ఎన్ని అనే వివరాలు తెలియచేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ కు దిశానిర్దేశం చేశారు.సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థినులకు రక్షణ కూటమి ప్రభుత్వం విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణకు ప్రాధాన్యం ఇస్తుంది.

ఆడ బిడ్డలను ఇబ్బందిపెట్టేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దనీ, సామాజిక మాధ్యమాల్లోనూ, చదువుకొనే చోట, పని ప్రదేశాల్లో వారి రక్షణకు తగిన చర్యలు చేపట్టాలనీ పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినులకు పటిష్టమైన రక్షణ చర్యలు కల్పించాలని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ బాధ్యత తీసుకొని రక్షణ ఏర్పాట్లపై సమీక్షించాలని స్పష్టం చేశారు. అదే విధంగా హాస్టళ్లలో బాత్రూమ్స్ లేక ఆడ బిడ్డలు ఇబ్బందిపడుతున్నారని, వాటి నిర్మాణంపై దృష్టిపెట్టాలి అని తెలి పారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల శాసన సభ్యులు పాల్గొన్నారు.

అక్టోబర్,




ప్రజాభూమి




# కార్మికుల సంక్షేమం కోసం బిజెపి కృషి

## -కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకటరావు



ప్రజాభూమి ఏలేశ్వరం,

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం లింగంపర్తి సత్తెమ్మ తల్లి ఆలయ సమీపంలో ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో మేస్త్రి సంఘం అధ్యక్షులు లింగంపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ భారతదేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ముందంజలో ఉందని,కష్టించి పనిచేసే కార్మికుల శ్రేయస్సు కోసం అనేక రకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న ప్రభుత్వంగా అదేవిధంగా కార్మికులకు నివాస స్థలాలు,కార్మికులకు ఉచిత భీమా,ఈఎస్ఐ,పిఎఫ్ అనేక రకమైన పథకాలు ప్రవేశపెడుతున్నటువంటి సందర్భంగా కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు కూరాకుల రాజా,లింగంపర్తి పోస్ట్మాస్టర్ శ్రీమతి ఈశ్వరి,కార్మిక సంఘం సెక్రటరీ కర్రెడ్ల కాశీ విశ్వనాథం మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు గరికి నాగు, కర్రెడ్ల ఏసుబాబు,ఏడిద రాజు కార్మిక సోదరులు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ




ప్రజాభూమి, ప్రత్తిపాడు

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఈరోజు ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద దీపం -2 పథకం పేరిట నిర్వహించిన ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు... అర్హులైన మహిళలకి గ్యాస్ సిలిండర్ లు ఎమ్మెల్యే తన చేతులు మీదుగా అందజేశారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో భాగమైన ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ హామీ ని మా %చీణూ% ప్రభుత్వం నిలబెట్టుకుంది అన్నారు... ఉచిత గ్యాస్ సిలిండర్ లు ద్వారా మహిళల మోము లో చిరునవ్వులు చిందేలా చేసిన చంద్రబాబు గార్కి, పవన్ కళ్యాణ్ గార్కి, పౌరసరఫరాల శాఖామాత్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి కృతజ్ఞతలు తరలియజేస్తున్నాను అని అన్నారు.. కార్యక్రమం లో జనసేన నియోజకవర్గ బాద్యులు వరుపుల తమ్మయ్య బాబు, బీజేపీ నియోజకవర్గ బాద్యులు సింగిలిదేవి సత్తిరాజు మరియు NDA శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రీయ ఏక్తా దివస్




ప్రజాభూమి,పెద్దాపురం

పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ పెద్దాపురంలో నిన్న అనగా 31 అక్టోబర్ 2024న రాష్ట్రీయ ఏక్తా దివస్ జరుపుకోబడింది. ఈ నేషనల్ యూనిటీ డే సందర్భంగా రాష్ట్రీయ ఏకతా ప్రతిజ్ఞ ఆ విద్యాలయ ఇంచార్జి ప్రిన్సిపాల్ అయిన శ్రీ కె రామకృష్ణయ్య, పిజిటి ఇంగ్లీషు మరియు ఎన్ సి సి ఆఫీసర్ సనపల సత్యనారాయణ తదితర విద్యాలయ సిబ్బంది ద్వారా చేయబడినది. తదదనంతరం యూనిటీ రన్ అనే కార్యక్రమం నిర్వహించటం మరియు ఉపన్యాసం ఇవ్వడం జరిగినది. ముఖ్యంగా చెప్పవలసింది ఏంటంటే నవోదయ విద్యాలయాలు దీపావళి సందర్భంగా విద్యార్థులందరికీ సెలవు ప్రకటించడం జరిగినది అయినప్పటికీ దేశభక్తి పెంపొందించే నిమిత్తం మరియు ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జ్ఞాపకార్థం ఆయన దేశానికి చేసిన కృషి గుర్తుచేసే నిమిత్తం ఈ కార్యక్రమం అతి కొద్దిమంది తో చక్కగా నిర్వహించడం జరిగినది అని ఆ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపాల్ గారు అయిన శ్రీ కె రామకృష్ణయ్య గారు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

# ముళ్ళపూడి రాంబాబు మృతికి సంతాపం

ప్రజాభూమి, కాకినాడ



పౌరసంక్షేమ సంఘం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ముళ్ళపూడి రాంబాబు (79) మృతి పట్ల పౌర సంక్షేమ సంఘం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. పట్టణా భివృద్ధి పరిపాలనలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న రాంబాబు అధికారుల ప్రజల వార్డు మెంబర్ల సమైఖ్యతలో వారధిగా వుండి పనిచేసే వారని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు నివాళులర్పించారు. ఆయనతో కలిసి పనిచేసే అవకాశం 1998-2004 హయాం లో బీరక చంద్రశేఖర్ మున్సిపల్ చైర్మన్ గా వున్నప్పుడు జరిగింద న్నారు.

# చెత్త సేకరణ విషయంలో చిత్తశుద్ధితో పనిచేయాలి

## అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్

ప్రజాభూమి, కాకినాడ

పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ విషయంలో సిబ్బంది చిత్తశుద్ధితో వ్యవహరించాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కే.టీ.సుధాకర్ సూచించారు పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం ఉదయం ఏడీసీ 11, 12 సర్కిళ్లల్లో పర్యటించారు. చెత్త సేకరణ ఎలా జరుగుతున్నది గమనించారు. తడి, పొడి చెత్త సేకరణ వేర్వేరుగా చేపట్టాలని సూచించారు.



# అత్యంత పారదర్శకంగా దీపం-2 పథకం అమలు

**- లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి.**
**- ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అత్యంత పారదర్శకంగా దీపం-2 పథకం అమలుకు చర్యలు తీసుకున్నామని, లబ్ధిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తెలిపారు.శుక్రవారం విజయవాడలోని పటమటలో ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్.. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి దీపావళి కానుకగా మహిళల సేవల్లో దీపం-2 పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభించి, లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభించారని.. ఈ క్రమంలోనే జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లోనూ పథకాన్ని ప్రారంభించే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ప్రస్తుతానికి దాదాపు 4.96 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని.. వీరు పథకాన్ని ఉపయోగించుకోవాలన్నారు. పథకం కింద లబ్ధి పొందేందుకు ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్, ఆధార్ నంబర్, రైస్ కార్డు ఉండాలని, ఏప్రిల్-జులై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చి కాలానికి ఒక్కో సిలిండర్



చొప్పున ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏవైనా సమస్యలుంటే 1967 టోల్‌ఫ్రీ నంబరకు ఫోన్ చేయొచ్చని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధిమీనా సూచించారు.

**కూటమి ప్రభుత్వం హయాంలో పేదల జీవితాల్లో వెలుగులు: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**

కూటమి ప్రభుత్వం హయాంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో సూపర్-6లో భాగంగా వరుసగా పథకాలను అమలుచేస్తున్నట్లు విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. దీపం-2 పథకం కింద గ్యాస్ సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోనే లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమవుతుందన్నారు. పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేసేందుకు, ఎక్కడా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము జమవుతుందన్నారు. దీపం-2 పథకం అమలుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,684 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు గౌరవ ప్రధాని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే పెంచిన పెన్షన్ మొత్తాన్ని అందించడం జరుగుతోందని, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని కూడా ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో ఆర్‌టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కూడా అమల్లోకి రానుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు.ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం (దీపం-2) అమలు విధానాన్ని విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య లబ్ధిదారులకు వివరించారు.

**పెన్షన్ల పంపిణీలో భాగస్వాములైన అధికారులు, ప్రజాప్రతినిధులు:**

దీపం-2 పథకం ప్రారంభోత్సవం అనంతరం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్.. డీఆర్‌డీఏ అధికారులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్‌టీఆర్ భరోసా కింద జిల్లాలో 2,31,961 పెన్షనర్లకు రూ. 97.93 కోట్ల మేర పంపిణీకి సంబంధించిన కార్యక్రమం శుక్రవారం ఉదయం ఆరు గంటలకే ప్రారంభం కాగా.. జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, కార్పొరేటర్లు ముమ్మినేని ప్రసాద్, సీహెచ్ ఉషారాణి, హెచ్‌పీ గ్యాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రారంభిస్తున్న దీపం-2 పథకం ప్రతి మహిళల జీవితాల్లో గుర్తుండిపోయే మంచి సందర్భం

## జిల్లా కలెక్టర్ షణ్మోహన్

ప్రజాభూమి, కాకినాడ

దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రారంభిస్తున్న దీపం-2 పథకం ప్రతి మహిళల జీవితాల్లో గుర్తుండిపోయే మంచి సందర్భం అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ 6లో భాగంగా సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి దీపం-2 జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ పట్టణం సూర్యకళా మందిరంలో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ రూరల్, కాకినాడ పట్టణం, ప్రత్తిపాడు శాసనసభ్యులు పంతం నానాజీ, వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్లు తుమ్మల పద్మజ లక్ష్మి, కడలి ఈశ్వరీ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై దీపావళి కానుకగా ప్రభుత్వం అందిస్తున్న దీపం-2 పథకం మహిళా లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి అమలు చేస్తున్న దీపం-2 పథకం కింద జిల్లాలో సుమారుగా 6 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. దీపం-2 పథకం ప్రతి మహిళ జీవితాల్లో గుర్తుండిపోయే మంచి సందర్భం అని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం కోసం బియ్యం కార్డు, గ్యాస్ కనెక్షన్ కలిగిన ప్రతి ఒక్కరిని లబ్ధిదారునిగా చేసిందన్నారు. లబ్ధిదారులెవ్వరు ఆందోళన చెందవలసిన పనిలేదని, అర్హులైన ప్రతిఒక్కరి ఆధార్ కార్డుకు అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్ కి సందేశం వస్తుందన్నారు. తమ సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 1967 కి లేదా జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చు అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.



కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లబ్ధిదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకునే అద్భుతమైన సూపర్ సిక్స్ లోని పథకాలకు రూపకల్పన చేసిందన్నారు. మహిళలను ఆర్థికంగా, ఆరోగ్యంగా ఆదుకునే లక్ష్యంతో దీపం -2 పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంక్రాంతి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి మాటను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు.

కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నేటి నుంచి అక్క చెల్లెమ్మల జీవితాల్లో చీకటి తొలగిపోయి వెలుగు వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నేడు దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రం కష్టసమయంలో, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న తరుణంలో, చదువుకున్న యువతకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేని సందర్భంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పరిపాలన చేపట్టిందన్నారు. తాను మొదటిగా శాసన సభ్యులుగా ఎన్నికైన 1999 లోనే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలు పడుతున్న కష్టాలను గుర్తించి ఉచిత గ్యాస్ కనెక్షన్ మంజూరు చేశారని ఎమ్మెల్యే కొండబాబు గుర్తు చేశారు. ఈ దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 876 రూపాయలు రాయితీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కాకినాడ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు.

ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపల సత్యప్రభ మాట్లాడుతూ ఈ దీపావళి ప్రతి మహిళల జీవితాల్లో కాంతిని తీసుకువచ్చిందన్నారు. సూపర్ సిక్స్ లో బాగా నేటి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించుకోవడం గొప్ప శుభ పరిణామని ఆమె అన్నారు. సంక్షేమానికి అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందని ఆమె తెలిపారు.

జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద జిల్లాలో ఉన్న 6.92 గ్యాస్ కనెక్షన్ల కు గాను ఇప్పటివరకు 5,11,756 మంది అర్హులను గుర్తించడం జరిగిందన్నారు. నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఇవ్వబడుతుందని, నేటి నుంచి ప్రారంభమైన ఈ పథకానికి సంబంధించి మొదటి సిలిండర్ కొరకు మార్చి 31, 2025 లోపు బుక్ చేసుకోవాలన్నారు. జిల్లాలో దీపం-2 పథకం కింద అక్టోబర్ 29 నుంచి గ్యాస్ బుకింగ్ ప్రారంభమైందని గ్యాస్ సిలిండర్ ధరను లబ్ధిదారులు డెలివరీ సమయంలో చెల్లిస్తే..ఆ సొమ్ము 48 గంటల వ్యవధిలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. ఈ పథకం కింద కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 60,435 మంది, కాకినాడ పట్టణ నియోజకవర్గంలో 58,226 మందిని ఇప్పటివరకు అర్హులుగా గుర్తించడం జరిగిందని జేసీ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎంవీ.ప్రసాద్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, కాకినాడ అర్బన్ తహశీల్దార్ జితేంద్ర, పౌరసరఫరాల శాఖ సీఎస్డీటీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం గారు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయండి.

**భవన నిర్మాణకార్మికులు కలెక్టరేట్ వద్ద 11న జరిగే ధర్నాకు తరలి రండి**
**తోకల ప్రసాద్ పిలుపు.....**

ప్రజాభూమి, పెద్దాపురం,

పెద్దాపురం పట్టణ తాపీ పని వారాల వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం పెద్దాపురంలో స్థానిక మరిడమ్మ తల్లి గుడి సమీపంలో గల కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు గదుల నూకరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు కాలేదని, 2019కి ముందు సుమారు ఐదు కోట్ల రూపాయలు పైనే భవన నిర్మాణ కార్మికుల క్లెయిమ్స్ పెండింగ్లో ఉన్నాయని, ఒక్క క్లైమ్ కూడా మంజూరు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఎన్నికల ముందు మేము అధికారంలోకి రాగానే భవన నిర్మాణ



కార్మికులు సమస్యలు పరిష్కరిస్తామని, యధావిధిగా సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, భవన నిర్మాణ కార్మికులకు హామీలు ఇచ్చారని, హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. భవన నిర్మాణాల ద్వారా కొన్ని కోట్లాది రూపాయలు సెస్ నిధులు సంక్షేమ బోర్డుకి చేరుతున్నాయని, కానీ కార్మికుల కొరకు వసూలు చేస్తున్న చెస్సు ఒక్క రూపాయి కూడా కార్మికులకు చేరడం లేదని, కనీసం ఈ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అయినా భవన నిర్మాణ కార్మికుల పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ తక్షణమే మంజూరు చేయాలని, తెలంగాణ రాష్ట్రం వలె ఆంధ్ర రాష్ట్రంలో కూడా సంక్షేమ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు భవన నిర్మాణ కార్మికులకు యధావిధిగా అమలు చేయాలని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రసాద్ అన్నారు. ఇసుక స్టాక్ పాయింట్ యాడ్ లు ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కౌంటర్ ఏర్పాటు చేయాలని, ఆన్లైన్లో కన్నా ఆఫ్లైన్ మార్కెటింగ్ ఎక్కువ జరుగుతుందని, గత ప్రభుత్వం కన్నా ఇసుకను అధిక ధరలకు అమ్ముతున్నారని, ఉచిత ఇసుక పాలసీపై అధికారుల పర్యవేక్షణ కరువైందని, ఇసుక, సిమెంట్, స్టీల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, టైల్స్ తదితర నిర్మాణంలో ముడి సరుకులు అధిక ధరలు నియంత్రించాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై నవంబర్ 11వ తేదీన కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా జరిగినని, ధర్నాకు తాపీ మేస్త్రీలు, పెయింటర్లు, ఎలక్ట్రిషన్లు, ప్లంబర్లో, వడ్రంగి పని వారు, టైల్స్ మేస్త్రీలు, మార్బుల్ మేస్త్రిలు, తదితర 36 రంగాల కార్మికులు పనులు పక్కన పెట్టి తాడోపేడో తేల్చుకునేందుకు తరలిరావాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బత్తుల మురళి, కోన శ్రీను, ఎస్ కే ఏసు, కమటం కాశి, సిరికి రాంబాబు, ఎర్ర రామకృష్ణ, మల్లి రెడ్డి కృష్ణ, సత్తిబాబు పాల్గొన్నారు.

# నన్నయలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్

ప్రజాభూమి, రాజమహేంద్రవరం,

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఓ ఎన్ జి సి కొలాబరేషన్ తో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ని నిర్వహించారు. ప్రోగ్రాం కన్వీనర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి విజయనిర్మల మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వైస్ శ్రీనివాసరావు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి సుధాకర్, ఓ.ఎన్.జి.సి సహకారానికి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు వక్తృత్వం మరియు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.




డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్, బోటని, సైకాలజీ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎస్ రాజ్యలక్ష్మి, డాక్టర్ వి పద్మావతి, డాక్టర్ ఎంవీఎస్ఎస్ నారాయణ, డాక్టర్ వై సుష్మా ప్రియ, డాక్టర్ బి రాజశేఖర్, డాక్టర్ ఎల్ ముత్యాల నాయుడు సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
ఏలూరు

# అచ్చియ్యపాలెంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



మండలంలోని అచ్చియ్యపాలెంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన డాక్టర్ తెల్లం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 153 మందికి అత్యాధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 11 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరం కాగా వారికి ఉచితంగా ఆపరేషన్లు చేసేందుకు కంటి ఆసుపత్రికి తీసుకెళ్లారు. మరో 55 మందికి కళ్లజోళ్ళు అవసరం కాగా, వారికి స్వచ్ఛంద సేవా సంస్థ ఆమెన్ ట్రస్ట్ కళ్లజోళ్ళు ను ఉచితంగా అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, కంటి ఆసుపత్రి తరపున చంటిబాబు, కరీముల్లా, మణికంఠ, సాయి, ఆమెన్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇవాంజలిన్ అశోక్, పొడియం సూర్యచంద్రరావు, టి. గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల విద్యుత్ మీటర్లు తొలగించిన వారిపై చర్యలకు కెవిపిఎస్ డిమాండ్

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



దళితుల విద్యుత్ మీటర్లను తొలగించిన ఆ శాఖ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.మాల్యాద్రి అన్నారు. మండలం లోని రెడ్డి గణపవరంలో శుక్రవారం కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్‌సంయుక్తంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలం పరిధిలో ఎస్సీల కరెంటు మీటర్లను తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఉచిత విద్యుత్ సబ్సిడీని సక్రమంగా అమలు చేయాలని, ఎస్సీల ఇళ్ల మీటర్లను పట్టికెళ్ళిపోయిన అధికారులపై చర్య తీసు కోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ మాల్యాద్రి అన్నారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి దళిత గిరిజనుల తీసేసిన విద్యుత్ మీటర్లను బిగించాలని, లేనిపక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మొగలి గంగరాజు, కొండయ్య, మారయ్య, బాబురావు, జి దుర్గమ్మ, రమాదేవి, అమిర్ల దుర్గమ్మ, చందర్రావు, సుబ్బారావు, పాల్గొన్నారు.

# పోరాటాల ఫలితమే పెద్ద వాగు కాలువల మరమ్మతులకు నిధులు కేటాయింపు: ప్రజా పందా

ప్రజాభూమి, వేలేరుపాడు



పెద్ద వాగు ప్రాజెక్టు విషయంలో రైతులకు న్యాయం చేయాలని, కుడి, ఎడమ కాలువలు మరమ్మత్తులు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా ఎన్నో రకాల పోరాటాలు చేయడం జరిగిందని దాని ఫలితంగానే నేడు ప్రభుత్వం మరమ్మత్తుల కొరకు 44 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రజాపంథా కార్యాలయంలో తుర్రం తమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌస్, సిరికొండ రామారావు లు మాట్లాడుతూ, ఉద్యమాల ఫలితంగానే ప్రభుత్వం స్పందించి జీవో ఆర్టీ నెంబర్ 65 ప్రకారం మరమ్మతుల కొరకు 44 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ప్రజాపందా ఎప్పుడు ప్రజల కోసం ప్రజా సమస్యలపై అనేక కార్యక్రమాలను కొనసాగిస్తూ వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదేవిధంగా ప్రభుత్వం జిల్లా అధికారులు మిగతా కాలువలను మరమ్మత్తులు చేపించాలని ఈ సందర్భంగా కోరారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సాయం చంద్రరావు, కట్టం వీరాస్వామి, ముత్యాలరావు, కారం సత్యవతి , రాంబాబు, మోసం రాజారావు, ఆశ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# మండల ఫొటోగ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాభూమి,టి.నరసాపురం.



మధురమైన జ్ఞాపకాలను అప్పటికి, ఇప్పటికి,ఏనాటికైనా నిలిచిఉండేలా చేసేది ఫొటో మాత్రమె ఆని టి నరసాపురం ఏ ఎస్ ఐ జయకుమార్ అన్నారు. మండల ఫొటో గ్రాపర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే బస్ షెల్టర్ వద్ద శుక్రవారం జరిగింది. నూతన అధ్యక్షునిగా పి వేంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి చిన్నా మాట్లాడుతూ ప్రతి టెక్నాలజీ లోనూ ఫొటొ గ్రాఫర్ ప్రాముఖ్యత ఎక్కువగా ఉందని, ప్రతి క్షణాన్ని ఒక మధుర క్షణంగా చూపించేది ఫొటొనే అని కొనియాడారు. నూతన అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఫొటో గ్రాఫర్ కు ముఖ్యంగా ఉండాల్సింది క్రమశిక్షణ ఆని యునియన్ ను క్రమశిక్షణతో ముందుకు తీసుకొని వెళతానన్నారు. అంతే కాకుండా గత ఏడాది విద్యార్థుల కోసం బస్ షెల్టర్ నిర్మించడం జరిగిందని మునుముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు యూనియన్ సహకారంతో చేపడతామన్నారు. నూతన కార్యవర్గం కార్యదర్శి పి చందును,కార్యవర్గ సభ్యులను చిన్నా ప్రమాణస్వీకారం చేయించారు.కార్యక్రమంలో టి నరసాపురం జెడ్ పీ హెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు లింగస్వామి, మండలంలోని ఫొటో గ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కి ఘన నివాళులు

ప్రజాభూమి, ప్రత్తిపాడు,



: భారత రత్న, ఉక్కుమనిషి, భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి మరియు జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భముగా ఈరోజు ప్రత్తిపాడు బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి మదినే బాబ్జి ఆధ్వర్యంలో పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు సింగిలిదేవి సత్తిరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం పటేల్ 562 సంస్థానాలను భారత్ లో విలీనం చేసిన ఘనుడు,తొలి ఉప ప్రధాని గా దేశం లో అనేక సంస్కరణలు చేసిన రాజకీయ వేత్త అని కొనియాడారు.ప్రధాని నరేంద్ర మోడీ ఆయన చేసిన సేవలు గుర్తించి గుజరాత్ లో 182 మీటర్ల ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేశారని , పటేల్ జయంతి ని జాతీయ ఐక్యత దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు.పటేల్ ఆశయాలకు అనుగుణంగా మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్, మదినే బాబ్జి తదితరులు పాల్గొన్నారు

# ఏరులై పారుతున్న మద్యం!ఇదేనా గ్రామస్వరాజ్యం!

## వీధి వీధినా బెల్ట్ షాపులు! దీపావళికి ప్రజలకు కానుక!

ప్రజాభూమి ప్రతినిధి , ఏలూరు

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యాంధ్రప్రదేశ్‌గా మారిపోయిన రాష్ట్రం. జగన్ సర్కార్ రద్దు చేసిన బెల్టు షాపులను తిరిగి ఓపెన్ చేయడమే కాదు బహిరంగంగానే వేలంపాటలో దక్కించుకనేందుకు పోటీ పడుతున్న పరిస్థితి నెలకొంది.పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే సంత మార్కెట్లలో సైతం మద్యం దొరుకు తుండటం విశేషం. ఎమ్మెల్యే, స్థానిక అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో బెల్టు షాపుల కేటాయింపు జరుగుతుండగా క్వార్టర్ ఆటిల్‌కు రూ. 20 నుండి రూ.30 వరకు మరికొన్ని ప్రాంతాలలో క్వార్టర్ బాట్లు 200 రూపాయలు వరకు విక్ర



యిస్తున్నారు .అధిక ధర వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. మద్యం వ్యాపారులు ఇదే అదునుగా షాపు లైసెన్స్ ఫీజు రాబట్టుకోవడంతో పాటు భారీగా లాభాలు అర్జిస్తుండగా ప్రజల ప్రాణాలు మాత్రం పోయే పరిస్థితి నెలకొంది. విచ్చల విడి మద్యంతో శాంతి భద్రతలు దెబ్బతినే పరిస్థితి నెలకొనగా మహిళలు, పిల్లల ప్రాణాలకు రక్షణేది అని ప్రజలు వాపోతున్న పరిస్థితి నెలకొంది. ఏలూరు జిల్లాలలో అక్కడక్కడ అధికారులు మాత్రం రైడింగ్ చేసి ఒకటి రెండు కేసులు నమోదు చేస్తున్నారు. సాక్షాత్తు కామవరపుకోటలో షాపులో పాట ఉన్నతను బెల్ట్ షాపు నేనే ఇచ్చానని బహిరంగంగా ఎక్సైజ్ అధికారులకు చెప్పడం విడ్డూరంగా ఉంది. రూపాయి ఎక్కువ తీసుకున్న లైసెన్స్ రద్దు చేస్తానన్నప్పటికీ కూడా వ్యాపారస్తులు విచ్చలవిడిగా ఎవరికి తోచిన విధిగా వారు మద్యం ఎకరాలు సాగిస్తున్నారు వీధికో బెల్ట్ షాపు గ్రామాలకు బెల్ట్ షాపు ప్రతి కిరణ కుట్లు బెల్ట్ షాపులుగా కొనసాగుతున్నాయి. మూడు షాపులు 6 బెల్ట్ షాపులుగా కొనసాగి పరిస్థితి నెలకొంది. దీపావళి గిఫ్ట్ ఇదే ప్రజలకు ఇచ్చేది ప్రభుత్వం.

# లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్



## - పూజలో పాల్గొన్న జిల్లా శాసనసభ్యులు

ప్రజాభూమి, జీలుగుమిల్లి

గోపాలపురం నియోజకవర్గం ద్వారక తిరుమల మండలం ఐ ఎస్ జగన్నాధపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆలయాన్ని సందర్శించి, దర్శించుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో వేద పండితులతో ప్రత్యేక పూజా, హెూమయజ్ఞం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు,ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు,ఆంధ్రప్రదేశ్ టూరిజం మినిస్టర్ కందుల దుర్గేష్ , గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు , ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ,జిల్లా జనసేన ప్రెసిడెంట్ కోటికలపూడి గోవిందరావు, నారా శేషు ,జిల్లా ప్రధాన కార్యదర్శి కారాటం సాయి ,జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# గృహ లబ్ధిదారులను ప్రోత్సహించాలి..

## త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా అవగాహన కల్పించాలి

## అదనపు కె.టి.సుధాకర్

ప్రజాభూమి, కాకినాడ

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో గృహాలు మంజూరైన లబ్ధిదారులు కొమరగిరి లేఅవుట్లో గృహనిర్మాణాలు పూర్తి చేసుకునేలా చూడాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ టి.కె.సుధాకర్ సూచించారు. శుక్రవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో హౌసింగ్ పీడీ సత్యనారాయణతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో నగరపాలక కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వెంకట్రాజు, ఏడీహెచ్ సిరిల్, హౌసింగ్ ఈఈ, ఏఈలతో పాటు నగరపాలక సంస్థ నోడల్ ఆఫీసర్లు, స్పెషల్ ఆఫీసర్లు, వార్డు సచివాలయ సిబ్బంది, కమ్యూనిటీ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీసీ సుధాకర్ మాట్లాడుతూ.. మార్చి నాటికి గృహ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. కొమరగిరి లేఅవుట్‌లో రెండో ఫేజ్‌లో మంజూరైన 950 మంది గృహ లబ్ధిదారులకు రుణాలు అందించే



ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. వార్డు స్థాయిలో గృహ నిర్మాణదారులతో సమావేశం నిర్వహించి, గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన నగరపాలక సిబ్బందికి హౌసింగ్ అధికారులు పలు సూచనలు చేశారు. ఫేజ్ 1లో గృహాలు మంజూరైన వారికి ఫేజ్%-%2లో అవకాశం ఏ మాత్రం ఉండదనే విషయాన్ని కూడా స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒక్కసారి అవకాశం చేజారితే మరలా రాదని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు.

# అమాయకులను సాంకేతిక పరిజ్ఞానంతో దురాశ కల్పించి దోచుకుంటున్న సైబర్ నేరగాళ్లపై నేటి యువతరం అవగాహన కల్పించుకోవాలి.

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

స్థానిక ఏలేశ్వరం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో స్పార్క్ ఫాండేషన్ మరియు ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ల ఆధ్వర్యంలో సైబర్ నేరాలు పై నిర్వహించిన "అవగాహనా సదస్సు ' లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల అవగాహన లేక ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా నష్ట పోయి ఎందరో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు . సైబర్ నేరగాళ్లు సాంకేతిక పరిజ్ఞానం ను వినియోగించుకొని, అవగాహన లేని వారిని, దురాశ పరులను, అమాయకులను టార్గెట్ చేసి దోచుకొంటున్నారు ఆశ కు లోను చేసి వారి జీవితాలతో ఆడుకొంటున్నారని ఆందోళన వ్యక్తం






చేసారు..అటువంటి తరుణంలో నేటి సమాజం నకు సైబర్ నేరాల పట్ల అవగాహనా ఎంతో అవసరమ్మన్నారు , నేటి కార్యక్రమం ద్వారా అద్భుతం గా అవగాహనా కల్పించిన స్పార్క్ మరియు ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘాల సభ్యులు అభినందనీయులు ఆమె వ్యాఖ్యణించారు.ఈ కార్యక్రమం లో స్పార్క్ ఫౌండేషన్ సభ్యులు ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం సభ్యులను పెద్దాపురం డి.ఎస్.పి ప్రత్తిపాడు సిఐ ఏలేశ్వరం ఎస్సైలను ప్రకృతి పర్యావరణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సకిరెడ్డి విజయబాబుని సంఘ ముఖ్య కార్యదర్శి గోళ్ళ నాగేశ్వరావుని ఉపాధ్యక్షులు లైన్ అనుసూరి నాగేశ్వరావు సంఘ కార్యవర్గ సభ్యులను స్పార్క్ ఆర్గనైజేషన్ చైర్మన్ సందీప్ ను వారి మిత్ర బృందాన్ని ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఎ శ్రేణులు పెద్ద సంఖ్య విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 45 ఏళ్ళుగా పోరాడుతున్న మల్లిసాల, కే గోపాలపురం పేదలకు అడ్డ కొండ సీలింగ్ భూములపై పట్టాలు ఇవ్వాలి.

## ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి, జగ్గంపేట

మల్లిసాల గ్రామానికి చెందిన అడ్డ కొండ సీలింగ్ భూములను 45 ఏళ్లుగా పోరాడుతున్న కే .గోపాలపురం, మల్లిసాల గ్రామాల ప్రజలకు కేటాయించి,పట్టాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. మల్లిసాల గ్రామానికి చెందిన అడ్డుకొండ సీలింగ్ భూములలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతు కూలీలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అడ్డ కొండ సీలింగ్ భూములపై ఏలేటి ఫ్యామిలీకి వ్యతిరేకంగా సీ.సీ.ఎల్.ఏ కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో గత 45 ఏళ్లుగా ఆ భూములలో అనేక నిర్బంధాలను, కేసులను ఎదుర్కొని, పేదలు పోరాడుతున్నారన్నారు. అప్పటినుండి అనేక డబ్బులు ఖర్చు పెట్టి, తమ శ్రమను వెచ్చించి ఆ భూములను సాగు చేసి, తోటలు పెంచి నష్టపోయారన్నారు. అనేక కోర్టులలో తిరిగి, తిరిగి ఇన్నాళ్లకు సీ.సీ.ఎల్. ఏ కోర్టు తీర్పు తో ఏలేటి ఫ్యామిలీ అన్యాయాలకు, దౌర్జన్యాలకు ఫుల్ స్టాప్ పడిందన్నారు. ఆ భూములను స్థానిక ఎమ్మెల్యే గారు పరిశ్రమలకు కేటాయిస్తామనడం అన్యాయం అన్నారు. 45 ఏళ్లుగా పోరాడుతున్న ప్రజలకే ఆ భూములను కేటాయించి పట్టాలవ్వాలని డిమాండ్ చేశారు.




లేనిపక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, పి డి ఎస్ యు ( వి) రాష్ట్ర నాయకులు కడితే సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ డివిజన్ నాయకులు డి సురేష్, ఆకుమర్తి పెద్ద, లక్ష్మి, వేమగిరి వెంకటేశులు, కోడి నాగభూషణం, కోడి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## లోవ అమ్మవారికి 3 కిలోల వెండి పాదుకలు బహుకరణ - దాతలకు దేవస్థానం సత్కారం




ప్రజా భూమి తుని

ప్రముఖ పుణ్యక్షేత్రం లోవ వెలిసిన జగన్మాత శ్రీ తలుపులమ్మ అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి.అందుచేతనే భక్త కోటి అమ్మవారికి కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. ఇందులో భాగంగా గుంటూరుకు చెందిన ఆలూరి అనురాధ శశిధర్ దంపతులు లక్షా30వేల రూపాయల వ్యయంలో 3కిలోల వెండితో తయారు చేసిన పాదుకలు బహుకరించారు. ప్రత్యేక పూజలు చేసిన తర్వాత అనురాధ శశిధర్ దంపతులు వెండి పాదుకలను అర్చకులు, వేద పండితులకు అందజేసారు. దాతలను సత్కరించిన ఆలయ అధికారులు అమ్మవారి శేష వస్త్రాలు అందజేశారు

## యనమల ఇంట దీపావళి కాంతులు

ప్రజా భూమి తుని



తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు నివాసం దీపావళి కాంతులతో ధగధగలాడింది.సాంప్రదాయ పద్దతిలో యనమల ఇంట దీపావళి పర్వదినం వైభవంగా జరిగింది.తుని మండలం తేట గుంటలోని యనమల నివాసం విద్యుత్ కాంతులు బాగా ఆకర్షించింది. దీపావళి పర్వదినాన్ని పురస్కరిం చుకుని యనమల రామకృష్ణుడు విజయలక్ష్మి దంపతులు లక్ష్మీదేవి పుజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం సాంప్ర దాయ బద్ధంగా కాకర్స్ వెలిగించారు. ఈసందర్బంగాయనమల మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితం లో చీకట్లు తొలగికొత్త వెలుగులతో అష్టైశ్వర్యాలు సిరి సంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు

## కొత్తపల్లి అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో అక్టోబర్ 31వ తేదీ అర్ధరాత్రి విద్యుత్ సార్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి గండేపల్లి మంగయ్య మ్మ,, బొజ్జపు లక్ష్మి కి చెందిన తాటాకుల ఇల్లు పూర్తిగా కాలిపోయి రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి వారికి బియ్యం బట్టలు నిత్యవసర వస్తువులు అందించి ఎమ్మార్వో తో మాట్లాడి జరిగిన నష్టాన్ని కలెక్టర్ కు నివేదించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనపరెడ్డి బాబు, అడపా భరత్ బాబు, మంగ రౌతు రామకృష్ణ, దాసరి తమన్న దొర, సర్పంచ్ కాటమ స్వామి, గ్రామ టిడిపి అధ్యక్షులు దిండిరాజు, దివ్యాంగుల అధ్యక్షులు అడబాల సింగరయ్య, పోతా బత్తుల శ్రీను, తోట బాబి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాభూమి,గొల్లప్రోలు



గొల్లప్రోలులో శుక్రవారం శ్రీరామచంద్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహిం చారు.స్థానిక సాయి బాబా గుడి వద్ద కొంతసేపు ఆందోళన నిర్వహించిన కార్మికులు అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నాకు దిగారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని సక్రమంగా అమలు చేయాలని నినాదాలు చేశారు.గడచిన కొంత కాలంగా ఇసుక లేకపోవడంతో పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. నెలలు తరబడి పనులు లేకపోవడంతో ఆకలితో పస్తులు ఉంటున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు తమకు తక్షణం పనులు కల్పించాలంటూ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.తదనంతరం మండల పరిధి చేబ్రోలు గ్రామంలో గల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసం వద్దకు వెళ్లి అక్కడే ఉన్న పిఠాపురం నియోజవర్గ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యను తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కార్మికులు మర్రెడ్డిని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో భావన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అనిశెట్టి నూకరాజు, మాగిరెడ్డి గంగబాబు, చేదులూరి రత్నాజీ,ఎరకం లోవరాజు,సిద్దా లవకుశ, కోలా వీరబాబు,అనిశెట్టి రాజా,దేవరెడ్డి బుజ్జి, పడాల శ్రీను,మొగలి సూరిబాబు,గిడుతూరి శివ, దాసం నందీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం లో దీపం - 2 పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా సూపర్ సిక్స్ లో భాగమైన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని గోకవరం మండలంలో ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథులు గా హాజరయ్యి లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను అందించారు.ఈ కార్యక్రమంలో గవిని దుర్గా ప్రసాద్,పదిలం మురళ్లి,దోసపాటి సుబ్బారావు,చల్లపల్లి,దుర్గా ప్రసాద్,సుంకర శివ,గాజిగం నాని,శివరామ కృష్ణా,జీవీ నాయుడు, శివ,సూరంపాలెం బాలు, మేడిపోయిన శ్రీను, ఉలిసి ఐరాజు, రామకుర్తి నరసింహం, పితాని వీరబాబు,సూరపురెడ్డి నరేష్, రాజనాల శ్రీను, కుంచె కోటి,రామవరం ఎంపిటిసి దొడ్డ శ్రీను, నల్లల శివ, రాజా,మాదారపు వీరబాబు,మొగిలి గంగాధర్,రామిశెట్టి రాజు, రామ్ దీపు, అంకం ఓం, గంధం శ్రీనివాస్ఇతర నాయకులు ఉన్నారు.

## టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూను గజమాలతో సత్కరించిన జ్యోతుల శ్రీనివాస్

ప్రజాభూమి శంఖవరం :



తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడుగా నియమితులైన జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ)ని ఆయన స్వగ్రామం జగ్గంపేటలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు కార్యకర్తలతో కలిసి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల జగ్గంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారని, దీనితోపాటు ఆలయాలు నిర్మించారని, హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేశారని దీనితో టిటిడి బోర్డు సభ్యుడుగా నెహ్రూ నియమితులవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేకల కృష్ణ, కందా శ్రీనివాసు, సీతా రాంబాబు, శివ, వీరబాబు, శివశంకర్, రాంబాబు, పాల్గొన్నారు.

## దీపం 2.0 పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### అర్హులందరికీ సూపర్ సిక్స్ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజా భూమి జగ్గంపేట



కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన దీపం 2.0 పథకాన్ని జగ్గంపేట ఎమ్మార్వో కార్యాలయం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు నెరవేర్చడానికి దీపావళి నుండి దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు పథకాన్ని ప్రారంభించామని దీనికి ప్రతి నాలుగు నెలలకు ఒకసారి మీరు సిలిండర్ బుక్ చేసుకుని ఉచితంగా తీసుకోవచ్చని అన్నారు. ముందుగా సిలిండర్ కు మనం డబ్బులు కడితే మనకు తర్వాత బ్యాంక్ అకౌంట్ లో ఆ డబ్బులు పడతాయని అంటున్నారు. దీనిని ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే అయినా నేను దీనిని వ్యతిరేకిస్తున్నానని డబ్బులు కట్టకుండానే సిలిండర్లు అందించే విధంగా చర్యలు తీసుకునే విధంగా ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తానని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఇప్పుడు దీపం పథకం, తరువాత ఉచిత బస్సు, డిసెంబర్ లో నిరుద్యోగ భృతి, సంక్రాంతికి ఆడబిడ్డ నిధి, ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యేసరికి తల్లికి వందనం అన్ని పథకాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏ నెహ్రూ అన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మల్లిశాల వద్ద 225 ఎకరాలతో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, అత్తులూరి నాగబాబు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కామినేని జయశ్రీ, బచ్చల సుదీర్, ఎమ్మార్వో, ఎం డి ఓ, అధికారులు, సర్పంచులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నవంబర్ మాసంలో జరుగు అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి.

### ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి జగ్గంపేట



భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమర వీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను ఎత్తిపడుతూ ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టి యు, పిడిఎస్యు (వి), పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరుగు అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు రంగవల్లి నగర్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించి, అనంతరం అమరవీరుల సంస్మరణ ప్రారంభ సభను నిర్వహించారు. ఈ సభకు ఏపీ ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు మడికి సత్యం అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రధాన వక్త గా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, పిడిఎస్యు (వి), పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి) ప్రజా సంఘాలు శ్రేణులు, ప్రజలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలోని అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని,ప్రైవేటీకరణ,అధిక ధరలు, నిరుద్యోగం, అణిచివేత , వంటి సమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని, మతం పేరుతో ప్రజల్ని మభ్యపెట్టి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఇటువంటి తరుణంలో అమరవీరుల పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకుని, అసమానతలకు వ్యతిరేకంగా, అమరుల త్యాగాలను ఎత్తిపడుతూ నవంబర్ 4 న గోకవరం, 8 న గొల్లప్రోలు, 9 న సింగంపల్లి,13 న జగ్గంపేట, 14 న పెదపూడి, 15 న పెద్దాపురం, 16 న యు. కొత్తపల్లి, 18 న సామర్లకోట, 23 న రంపచోడవరం, 25 న తుని, 26 న మల్కిపురం, 27 న గంగవరం, 29 న రాజమండ్రి మరియు ముగింపు సభ 30 వ తేదీన కాకినాడలో జరుగు అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కాకినాడ, రాజమండ్రి, జగ్గంపేట లలో జరుగు సభలకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉభయ రాష్ట్రాల చైర్పర్సన్ కామ్రేడ్ విమలక్క హాజరవుతారన్నారు. అరుణోదయ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, రాష్ట్ర నాయకులు కొండ దుర్గారావు, ఏఐఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు కొంచెం అంజిబాబు, పిడిఎస్యు ( వి) రాష్ట్ర నాయకులు కే సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు మడికి సత్యం, కే రామలింగేశ్వర రావు, సత్యం, దేశెట్టి సురేష్,పారిశుధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు నాగమణి, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను ఆదుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట/గండేపల్లి




కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన దీపం 2.ఓ పథకాన్ని గండేపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు నెరవేర్చడానికి దీపావళి నుండి దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు పథకాన్ని ప్రారంభించామని, దీనికి ప్రతి నాలుగు నెలలకు ఒకసారి మీరు సిలిండర్ బుక్ చేసుకుని ఉచితంగా తీసుకోవచ్చని అన్నారు. ముందుగా సిలిండర్ కు మనం డబ్బులు కడితే మనకు తర్వాత బ్యాంక్ అకౌంట్ లో ఆ డబ్బులు పడతాయని అంటున్నారు. దీనిని ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే అయినా నేను దీనిని వ్యతిరేకిస్తున్నానని, డబ్బులు కట్టకుండానే సిలిండర్లు అందించే విధంగా చర్యలు తీసుకునే విధంగా ముఖ్యమంత్రి కి తెలియజేస్తానని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఇప్పుడు దీపం పథకం, తరువాత ఉచిత బస్సు, డిసెంబర్ లో నిరుద్యోగ భృతి, సంక్రాంతికి ఆడబిడ్డ నిధి, ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యేసరికి తల్లికి వందనం అన్ని పథకాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నెహ్రూ అన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మల్లిశాల వద్ద 225 ఎకరాలతో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు,ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండ బాబు,, సర్పంచ్ కందుల చిట్టిబాబు, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి బాబ్జి, వెలమాటి కాశి, జాస్తి వసంత్, అడబాల రామాంజనేయులు, శీలామంతుల వీరబాబు, బలిరెడ్డి గంగరాజు, పాలకుర్తి ఆదినారాయణ, దిడ్డి చిన్న శ్రీను, మేడిబోయిన శ్రీను, రామకుర్తి నరసింహ, సూరంపాలెం బాలు, సింగులూరి రాందీప్,ఎంపిడిఓ నాతి బుజ్జి, తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ దివ్యభారతి, ఏవో చంద్రరావు, కూటమి నాయకులు,అధికారులు, సర్పంచులు,అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ పిఠాపురం పట్టణంలో ఈరోజుదీపావళి రోజు ప్రతి కుటుంబంలో సంతోషాన్ని నింపే విధంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా దీపం 2.0 పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ ఎస్విఎస్ఎన్.వర్మ జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు తెలిపారు.పిఠాపురం పట్టణం వెంకట సత్య ఏజెన్సీ హెచ్పీ గ్యాస్ నందు దీపావళి కానుకగా మహిళలు సేవలో దీపం 2 పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.దీపం 2.0 పథకంలో ఇబ్బందులు ఉంటే 1967 సమాచారం అందించాలన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంతగానో కృషి చేయడం జరుగుతుందన్నారు.సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని చేర్చి అమలు చేయడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్డీయే కూటమి పక్షాల మద్దతుతోనే దీపావళి సందర్భంగా దీపం 2.0 పథకం కార్యరూపం దాల్చుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. కనకారావు,ఎమ్మార్వో, %దీన%ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ చల్లా లక్ష్మి, కడారి తమయ్యా నాయుడు,సురావరపు సురేష్,పిల్లా శివ, వార్డు కౌన్సిలర్లు,శ్రీ వెంకట సత్య ఏజన్సి సిహెచ్.రవిప్రసాద్, శ్రీనివాస హెచ్పి గ్యాస్ ఏజన్సీ పీ.శ్రీనివాస్ బాబా, వి.జె.రత్నం ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ,వి.విద్య ప్రియదర్శని,శ్రీ విశ్వనాథ సత్యసాయి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ గొల్లప్రోలు, సత్యనారాయణమూర్తి, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది లబ్ధిదారులు అధిక సంఖ్యలో ప్రజలు జనసేన నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ ను కలిసిన నూతన ఆర్డిఓ అఖిల !

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం నూతన ఆర్డిఓ గా బాధ్యతలు చేపట్టిన దేవరకొండ అఖిల శుక్రవారం టిడిపి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈసందర్భంగా ఆర్డీవో అఖిల మంత్రి సుభాష్ కి ఆక్సిజన్ మొక్క అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం మంత్రి సుభాష్ ఆర్డీవో అఖిల కొంతసేపు రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ పరిధిలోని విషయాలుపై చర్చించారు.

## కొండపోడు భూములపై ఆధారపడిన వారికి న్యాయం చేస్తాం

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో కొండపూడి భూముల పై ఆధారపడి సుమారు 80 కుటుంబాలు నివసిస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. అయితే వారందరికీ మల్లి శాల గ్రామంలో రానున్న కాలంలో ఇండస్ట్రియల్ పరిశ్రమను ఏర్పాటు చేసి వాటిలో జీవనోపాధి కల్పిస్తానని ఆయన ఆ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. శుక్రవారం జగ్గంపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన దీపం పథకం కార్యక్రమం లో ఆయన మాట్లాడారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



గోకవరం మండలం రంపయ రంపాలెం గ్రామానికి చెందిన చిక్కం రమేష్ ఇటీవల జగ్గంపేట ఎమ్మెల్సీ ఓట్ల మీటింగు వస్తుండగా రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలై చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు ఆయనను శుక్రవారం సాయంత్రం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారు పరామర్శించి యోగక్షేమాలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

## దీపం 2 పథకాన్ని ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, జెసి రాముడు

**మహిళలు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు పై హర్షం వ్యక్తం చెయ్యడమే నిదర్శనం - మంత్రి కందుల దుర్గేష్**



ప్రజా భూమి నిడదవోలు,

కూటమి ప్రభుత్వం ఇచ్చిన రెండోవ హామీ అమలు చెయ్యడం జరిగిందని, జిల్లాలో దీపం 2 పథకం కింద 5,29,070 మందికి రూ . 76 కోట్ల 95 లక్షల మేర ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చనున్నట్లు రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం స్థానిక రోటరీ ఆడిటోరియం లో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జేసీ చిన్న రాముడు, దీపం 2 పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఆర్థిక సామాజికంగా సాధికారికత సాధించాలని లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ కి జిల్లాలో శ్రీకారం చుట్టామని తెలిపారు. తద్వారా వారి కుటుంబాల పై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు తమ వంతుగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగానే నేడు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చెయ్యడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దీపం 2 పథకం ద్వారా 2,684 కోట్లు ఈ ఏడాది ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఐదేళ్ల కాలంలో రూ.13,423 కోట్లు ఖర్చు చేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా, పేదవారికీ మంచి చేయాలని, ఆర్థికంగా బలోపేతం చేయాలని ఆశయంతో మనస్సు ఉంటే మార్గం చూపుతుందని అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు కూడా అండగా నిలిచేలా 1650 కోట్ల రూపాయలు నాబార్డు నుంచి రుణం తీసుకొని చెల్లించిందని తెలిపారు. మెగా డీఎస్సీ పేరుతో గత ప్రభుత్వం నిరుద్యోగ యువతని మోసం చేసిందన్నారు. ప్రపంచస్థాయి నాయకుడు మోడీ , విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంచి చేసే పరిపాలన అందించాలనె ఆలోచన ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వం లో మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అన్ని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం సామాజిక భద్రత పెన్షన్లు రెండు వేల నుంచి మూడు వేలకు పెంచడానికి ఐదేళ్లు పడితే, కూటమి ప్రభుత్వం మూడు వేల నుంచి ఒకే సారి నాలుగు వేలకు పెంచినట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సామాజిక భద్రత ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేసిందని తెలిపారు. దీపం పథకం ప్రయోజనం పై మహిళలు ఎంతో అవగాహన కలిగి ఉండడం నేడు ప్రత్యక్షంగా చూస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ప్రజలు మహిళలు గ్యాస్ వినియోగించి తగ్గించారని, నేడు ఈ పథకం వల్ల తిరిగి గ్యాస్ వినియోగం పెరుగుతుందని తెలిపారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతారని తెలిపారు.జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేసే నేపథ్యంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని తెలిపారు. నేడు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం కింద దీపావళి పండుగ కానుకగా దీపం 2 కు అక్టోబర్ 29 నుంచి బుకింగ్ ప్రారంభం చేసి, నేడు లబ్ధిదారులకి నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు అర్హత కలిగిన 2,18, 590 మందిని గుర్తించి నట్లు వారిలో 21,582 మంది సిలిండర్ కోసం బుక్ చేసుకున్నట్లు తెలిపారు. బుకింగ్ చేసుకున్న 48 గంటల్లో వినియోగదారులు చెల్లించిన సొమ్మును తిరిగి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుగా గ్యాస్ ఏజెన్సీ లకి డబ్బులు చెల్లించినట్లు తెలిపారు.జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, జిల్లాలో 7,18,794 మందికి గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, వాటిలో 5,29,070 మంది దీపం 2 కింద అర్హులుగా గుర్తించామని తెలిపారు. ఈ పథకం కింద అర్హత కొరకు అవసరమైన గ్యాస్ కనెక్షన్ యాక్టివేషన్ లో ఉండాలన్నారు. ఈ కేవైసీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఫోన్ నెంబర్ లింక్ అయిన వారే అర్హులని తెలిపారు.మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# పోలవరం పై జగన్ అనవసరపు రాద్ధాంతం!

**రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రభుత్వానికి ఆర్థిక నష్టం .**
**2027 నాటికి పోలవరం పూర్తికి కూటమి ప్రభుత్వం కృషి.**
**నిత్య అవసరాలు ధరలు అదుపు చేస్తాం.**
**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ .**



ప్రజాభూమి,రామచంద్రపురం.

ఆంధ్ర ప్రజల జీవనాడి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై జగన్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, వచ్చే రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం రామచంద్రపురంలో తన క్యాంపు కార్యాలయంలో మంత్రి సుభాష్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కుంటుపడిందని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయన్నారు. ఎం అంటే అమరావతి, పి అంటే పోలవరం నినాదంతో అటు రాజధాని అమరావతి, ఇటు జాతీయ ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణమే ధ్యేయంగా యుద్ధ ప్రాతిపదికన పనులు సాగుతున్నాయి అన్నారు. గత ప్రభుత్వం ఏనాడు పోలవరం పై దృష్టి సారించకుండా కాలయాపన చేసి కూటమి ప్రభుత్వాన్ని నిందించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. జగన్ రివర్స్ టెండరింగ్ పేరుతో రూ. 628 కోట్లు ఆదా చేసినట్లు గొప్పలు చెప్పుకొని ఆ స్థానంలో రూ.2268.68 కోట్లు ప్రభుత్వంపై అదనపు భార్టం మోపారన్నారు. గత ప్రభుత్వం సకాలంలో పనులు చేయక పోవడం వల్ల వేల కోట్ల నష్టం వాటిలిందన్నారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రాజెక్ట్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుని రూ.11762 కోట్లు తో 73% పనులు ప్రగతి సాధించి అటు కేంద్రం, ఇటు ప్రజల ప్రశంసలు పొందామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక కేవలం రూ. 4100 కోట్లతో 3.28 శాతం మాత్రమే పనిచేసి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని ఆక్షేపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం పనులు ఓర్వలేని జగన్ ప్రజల్లో విషవాయువును వదులుతున్నారని ఆరోపించారు. కేవలం 11 సీట్లకే పరిమితమైన జగన్ ఏమి చేయాలో తోచక, పార్టీను కాపాడుకునే ప్రయత్నంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పై బురద జలుతున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం తమ వంతు కృషి చేస్తు, నిధులు కూడా మంజూరు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేని వైసిపి నాయకులు లోలోపల కుమిలిపోతున్నారని ఎద్దేవా చేశారు. ఇది వారి ఆరోగ్యానికి మంచిది కాదని గ్యాస్ట్రిక్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని మంత్రి చలోక్తి విసిరారు.ప్రాజెక్టు తొలి దశ పూర్తి చేసేందుకు రూ. 30 వేల 436 కోట్లు కేంద్రమంత్రి మండలి ఆమోదించింది అన్నారు.ప్రాజెక్టులో సాంకేతిక సవాళ్లు పరిష్కరించేందుకు అమెరికా, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి వచ్చిన నిపుణుల బృందం పర్యవేక్షిస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే 1.25 లక్షల ఎకరాలు భూమి సస్యశ్యామలం అవుతుంది అన్నారు.2019 నాటికి సవరించిన ప్రాజెక్టు అంచనా వ్యయం 38 శాతం పెరిగితే మరో 15 వేల కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడుతుంది అన్నారు.జగన్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆగదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ప్రాజెక్టు పూర్తి చేసే వరకు శ్రమిస్తూనే ఉంటారన్నారు.

**నిత్యవసరల ధరలు అదుపు చేస్తాం:మంత్రి సుభాష్.**

రాష్ట్రంలో నిత్యావసరాల వస్తువుల ధరలు పూర్తి నియంత్రణలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి సుభాష్ అన్నారు.గత ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం మెరుగైన పాలన అందిస్తుందని చెప్పారు.ఇటీవల వరుసగా సంభవించిన వరదలు, ప్రకృతి వైపరీత్యాలు, కార్తీక మాసం వల్ల కూరగాయల ధరలు పై కొంత ప్రభావం చూపిన మాట వాస్తవమేనని, అయినప్పటికీ ప్రజలపై భారం పడకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిత్యవసరాలైన ఆయిల్, చింతపండు,మినప్పప్పు, పెసరపప్పు తదితర ధరలు నేటికీ అందుబాటులోనే ఉన్నాయని మంత్రి అన్నారు. నిత్యవసరల వస్తువులు ధరలపై మాట్లాడేందుకు వైసీపీ నాయకులు డిబేటుకు సిద్ధమా అని మంత్రి సుభాష్ సవాల్ విసిరారు.సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ధరల నియంత్రణకు తమ ప్రభుత్వం, అధికారులు నిత్యం పనిచేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం చేసే నిరాధార ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## రెండు కుటుంబాల మధ్య కొట్లాట ముగ్గురు మృతి!

**అక్రమ సంబంధమే కారణమా?**
**భయం గుప్పెట్లో శలపాక గ్రామం.**
**శెలపాక గ్రామంలో కొనసాగుతున్న పోలీస్ పికెట్.**
**వివిధ కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్న పోలీసులు.**





ప్రజాభూమి, రామచంద్రపురం

రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన వివాదం కారణంగా కొట్లాటకు దారితీసి ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి సంఘటన స్థలానికి చేరుకున్నారు .గ్రామంలో భయానక వాతావరణం నెలకొంది. పోలీస్ పికెట్ కొనసాగుతోంది.పోలీసుల స్థానికులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కాజులూరు మండలం శెలపాక గ్రామానికి చెందిన బత్తుల చిన్ని , పొట్లకాయలు నాగేశ్వరరావు కుటుంబాల మధ్య వివాదం చోటుచేసుకుని కొట్లాటకు దారి తీయడంతో బత్తుల చిన్ని(55)బత్తుల రమేష్( 28) వాలంటీర్ బత్తుల రాజు (48) పంచాయతీ వార్డు మెంబర్ ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు మరో వ్యక్తి బత్తుల శ్రీను తీవ్ర గాయలతో ప్రాణాలతో బయటపడ్డాడు.దీంతో పోట్లకాయల నాగేశ్వరావు, తోపాటు ఆయనకుటింబీకులు మరో నలుగురు వ్యక్తులు కోట్లాలో పాల్గొనగా బత్తుల చిన్ని కుటుంబంలో మృతుల తోపాటు గాయాలుతో బయటపడ్డ శ్రీను కొట్లాటలో ఉన్నారు . కాగా ఈసంఘటన పై కాకినాడ రూరల్ సీఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ బత్తుల చిన్ని నాగేశ్వర కుటుంబీకులను అవమాన పరుస్తున్నాడన్న అన్న నేపథ్యంలో వివాదంచోటు చేసుకుదని దీంతో నాగేశ్వరావు కుటుంబీకులు కక్ష పెంచుకుని కొట్లాటకు దిగండతో ఘర్షణ తీవ్రమవడంతో ఒకే కుటుంబంలోముగ్గురు మృతికి కారణమైందని అన్నారు.కాగా గ్రామంలో ఎటువంటి సంఘటన జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ టికెట్ ఏర్పాటు చేశామని ప్రస్తుతం గ్రామంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని సిఐ తెలిపారు. ఈ సంఘటనపై శుక్రవారం కాకినాడ డి.ఎస్.పి రఘువీర్ విష్ణు ,సిఐ కృష్ణ చైతన్య, గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ , వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టి పలువుని సాయంత్రం వరకు విచారించారు అలాగే గ్రామంలో పంచనామా నిర్వహించారు .కోరంగి ఎస్ఐ సత్యనారాయణ రెడ్డి, కోరంగి గొల్లపాలెం తాళ్ళరేవు పోలీస్ స్టేషన్ల సిబ్బంది గ్రామంలో శాంతిభద్ర విఘాత కలకుండా పోలీసు పికెట్ నిర్వహిస్తూ ఉన్నాను .పథకం ప్రకారమే హత్యలు జరిగాయి. గురువారం రాత్రి శెలపాకలో చోటు చేసుకున్న కొట్లాటకు అక్రమ సంబంధమే కారణమా లేక మరో మరో కోణంలో ఏదైనా కారణం ఉందన్న ఇది ఎలా ఉండగా ఒక పథకం ప్రకారమే జరిగిందని , ఇక్కడ కేవలం ఒక కుటుంబంలో వ్యక్తులు వ్యక్తులు మాత్రమే మృతి చెందటం, మరో కుటుంబానికి చెందిన వ్యక్తులకు ఏవిధమైన గాయాలు కాకుండా బయటపడటం వంటి పరిణామాలు అనుమానాలకు దారితీసింది. కాగా బత్తుల కుటుంబాల చెందిన వ్యక్తులు నిరాయుధీలు కావడం పథకం ప్రకారం నాగేశ్వరావు కుటుంబీకులు ఆయుధాలతో దాడి చేయడం ప్రధానంగా ముగ్గురు చనిపోవడం వంటి పరిణామాలు పథకం ప్రకారమే జరిగిందని తెలుస్తుంది.కాగ అతిసమస్యాత్మక గ్రామంగా గుర్తింపు ఉండగా గత 25 సంవత్సరాల క్రితం గ్రామంలో తరచు వివాదాలు చోటు చేసుకోవడం వంటి పరిణామాలు ఉన్నప్పటికీ కాలక్రమేన వివాదాలకు స్వస్తి పలికి అందరూ సోదర భావంతో మసులుకుంటున్నప్పటికీ హఠాత్తుగా గురువారం రాత్రి చోటు చేసుకున్న ఈ సంఘటన రాయలసీమ ఫ్యాక్షనిజాన్ని తలపించి గ్రామంలో గత సంస్కృతిని పునరావృతం కానుందా అనేటువంటి అనుమానాలు ప్రజల్లో రేకెత్తిస్తున్నాయి. ఏది ఏమైనా గ్రామంలో మృత్యువాత పడ్డ ముగ్గురు కుటుంబాలలో దీపావళి రోజున చీకటలము కోవటం విచారకరంగా ఉంది.





## నెహ్రూ కలిసిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం నియోజవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన తిరుమలతిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా కాకినాడజిల్లా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు,జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు జగ్గంపేటలో గల జ్యోతుల నెహ్రూ స్వగృహంలో జ్యోతుల నెహ్రూను కలిసి జ్యోతుల శ్రీనివాసు గజమాలతో సత్కరించారు.అనంతరం జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ మెట్టప్రాంత సీనియర్ నాయకులు,అపర భగీరధులు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి అయిన జ్యోతుల నెహ్రూని కలియుగదైవం అయినటువంటి వెంకటేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ..సనాతన హిందూధర్మం పట్ల అంకితభావం గల సనాతన ధర్మం కాపాడే విషయంలో జ్యోతుల నెహ్రూ తనదైన శైలిలో కాపాడగలుగుతారని అదేవిధంగా గతం జ్యోతుల నెహ్రూ అనేక యజ్ఞయాగాదులు చేస్తూ హిందుత్వం పట్ల విశ్వాసం కలిగి,అంకితభావంతో హిందూ దేవిదేవతల పట్ల చాలా గౌరవంగా ఉండే వ్యక్తి అని జ్యోతుల నెహ్రూకి శుభాకాంక్షలు తెలియజేస్తూన్నాని,ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు మరియు రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూని తిరుమల తిరుపతి పాలకమండలి సభ్యునిగా నియమించినందుకు ఎన్డీఏ నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జ్యోతుల శ్రీనివాసు వెంట దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ మాజీ చైర్మన్ కందా శ్రీనివాసు, దుర్గాడ గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు కోమ్మూరి కృష్ణ,మొగిలి శ్రీను,జ్యోతుల సీతరాంబాబు,సఖినాల రాంబాబు,జ్యోతుల వాసు,మేడిబోయిన శ్రీను,జ్యోతుల శివ,కాపారపు వెంకటరమణ పూసలు,కొలా శివ,జ్యోతుల వీరబాబు,సఖినాల లచ్చబాబు,జ్యోతుల శివశంఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పాటుపడిన వారిని ఇప్పటికైనా గుర్తించండి

ప్రజా ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎలక్షన్ నేపథ్యంలో మున్సిపల్ కళ్యాణ్ మండపం నందు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకి వచ్చిన కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను జనసేన నాయకుడు కురుమళ్ళ రాంబాబు మీరు మూడు కండువాలు వేసుకోలేదు.మీరు ఏ పార్టీకి చెందిన వ్యక్తి అని అడగడంతో ఘర్షణ ఏర్పడింది.కూటమి పార్టీలో జనసేన మరియు టిడిపి కలిసిమెలిసి ఉంటున్నారని గత కొంతకాలంగా వైసిపి పార్టీ నుండి కూటమిలోకి వచ్చిన నాయకులే తగాదాలు సృష్టిస్తున్నారని ఎప్పటికైనా ముందు నుండి పార్టీ కోసం శ్రమించినా వారిని గుర్తించాలని అలా లేని ఎడల పార్టీకి మనుగడ లేకుండా పోతుందని బాధను వ్యక్తపరిచారు.కూటమి నాయకుల తీరుపట్ల అసహనం వ్యక్తం చేశారు. మేము మేము ఒకటేనని మధ్యలో వచ్చిన వారు మాత్రమే ఇటువంటి తగాదాలు పెడుతున్నారని, అటువంటి వారిని పార్టీ నుండి బహిష్కరించి కూటమి ఎదుగుదలకు తోరపాటు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





## వాసవి విజన్ క్లబ్ వారి సహకారంతో పేదలకు చీరలు నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం వాసవి విజన్ క్లబ్ వారి సహకారంతో దీపావళి రోజున. నిరుపేదల కళ్ళల్లో కోటి ఉషస్సులతోపండుగ జరుపు కోవాలని వారికి చీరలు, నిత్యావసర వస్తువులు, దీపావళి రోజు న పండుగ జరుపుకోవాలని బాణాసంచా యివ్వడ మైనది,ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ చినమనగొండ శివకుమార్, ట్రెజరర్ లింగం పూర్ణచంద్రరావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్): సూరే ఉమాదేవి రీజియన్ చైర్ పర్సన్ వెంకట లక్ష్మీనారాయణ, ప్రతిరోజు ఏదో ఒక సేవా కార్యక్రమం చేయాలన్న తపన ఆయనలో ఉంటుంది ఇలాంటి వ్యక్తులకు ప్రజలు సహాయ సహకారాలు అందిస్తే మరింత ముందుకు పోయి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అందుకని ఆయనకు మన వంతుగా కాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నా ఈ కార్యక్రమంలోక్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, మరి కొంతమంది ప్రముఖులు పాల్గొనడము జరిగినది.

## పుల్లయ్య సత్రం నందు.ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు

### పొట్టి శ్రీరాములు విగ్రహం పూలమాల వేసిన పొట్టి వారి వంశస్థుడు పొట్టి సుబ్బారావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగాపొట్టి వారి వంశస్థుడు పొట్టి సుబ్బారావు మాట్లాడుత 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా.తెలుగు జాతి కోసం ఒకే రాష్ట్రం.ఉండాలనే ఉద్దేశంతో ఆయన త్యాగం. తెలుగు జాతి ఉన్నంతవరకు.మరువలేనిది ఇప్పటి ముఖ్యమంత్రి వారికి ప్రాముఖ్యత ఇవ్వకుండా వారి పుట్టినరోజు రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన రోజు న అధికారికంగా ప్రకటించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు అనంతరంప్రభుత్వ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు ఫోటోలను ఉండేటట్టు చూడాలని పొట్టి వారి వారసులుగా మేము డిమాండ్ చేస్తున్నాము ఇప్పుడున్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో 150 అడుగుల పొట్టి శ్రీరాములు.కస్య విగ్రహాన్ని ప్రభుత్వంఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు వారసులగా మేముడిమాండ్ చేస్తున్నాం

## కిట్స్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో శవారం రోజున కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వ ర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ 7 వేడుక లనుఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియ రు ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ పాల్గొని ముందుగ తెలుగు తల్లి, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం ఉద్యమంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్. డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్వీఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ లో భాగంగా లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ పంపిణీ చేసిన కందుల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకంలోని దీపావళి కానుక మహిళల సేవలో దీపం 2 ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని తర్లుబార్డు రోడ్డులో గల శ్రీఉదయ్ భారత్ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ పంపిణీ.కార్యక్రమంనిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు ..ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీనాయకులు ఎమ్మార్వో చిరంజీవి, ఎండిఓ శ్రీనివాసులు గ్యాస్ ఏజెన్సీ వారు పాల్గొన్నారు.

## వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భ ముగా, రాచపూడి పుల్లయ్య ధర్మ సత్రము నందు, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు మూల కారకుడైన పొట్టి శ్రీరాములు మరియు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహా ములకు పూలమాలలు సమర్పించడం జరిగినది, ఈ కార్యక్రమమునకు రీజియన్ చైర్ పర్సన్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో అన్యాయానికి గురి అవుతున్నా నే భావనతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం డిమాండ్ కు బీజం పడింది పొట్టి శ్రీరాములు. ఆత్మార్పణ భాష సంయుక్త రాష్ట్రం కోసం ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందిఈకార్యక్రమంలో వాసవి విజన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, వాసవియన్ బైసాని నాగేశ్వరరావు పాల్గొనడము జరిగినది.

## ఈ కేవైసీ చేసుకొని ఉచిత గ్యాస్ పథకాన్ని సద్వినియోగపర్చుకోండి

### ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇండియన్ గ్యాస్ ఖాతాదారులు తమ ఆధార్ కార్డు గ్యాస్ ఏజెన్సీలో కేవైసీ చేపించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం ఓల్డ్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి మా ఏజెన్సీ లో ఉన్న సుమారు పదకొండు వేల మందికి ఉచిత గ్యాస్ పథకానికి అర్హులుగా



ఉన్నారని, వారంతా తమ యొక్క ఈ కేవైసీ చేపించుకొని ఉచిత గ్యాస్ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మా ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వహణలో ఏమైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే సరిచేసుకొని వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ లో ప్రధానమైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తున్నాం.

**.ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లు ఉచితంగా లబ్ధిదారులకు అందిస్తున్నాం.**

**లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**లబ్ధిదారులు సమస్యల పరిష్కారం కొరకు టోల్ ఫ్రీ నంబర్ "1967"ని ఫోన్ ఫోన్ చేస్తే పరిష్కరిస్తాం.**

**సిటీ శాసనసభ్యుల ఆది రెడ్డి వాసు**

**జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు**

ప్రజాభూమి, కాకినాడ

ఎన్డీఏ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగమైన సూపర్ సిక్స్ లో ప్రధానమైన దీపం పథకం–2 క్రింద నేడు లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ లను పంపిణీ చేస్తూ ఇచ్చిన హామీని అమలు చేస్తున్నామని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన దీపం పథకం–2 (ఉచిత గ్యాస్ సిలిండర్లు) స్థానిక గోదావరి గట్టున ఉన్న ప్రసాద్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర రజక కల్యాణ మండపంలో శు క్రవారం శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు, ఆర్డీవో కృష్ణ నాయక్, స్థానిక నాయకులు అధికారులతో కలిసి లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు లబ్ధిదారులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా చిత్తశుద్ధితో అమలు చేస్తున్నమన్నారు. ప్రభుత్వం సంవత్సరానికి ఇంకా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తుందని ముందుగా లబ్ధిదారులు సిలిండర్ కి అవసరమైన డబ్బును చెల్లిస్తారని, అనంతరం రెండు రోజుల్లో తిరిగి వారి ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు విధి విధానాలు వివిధ మాధ్యమాలు ద్వారా అధికారులు



తెలియజేయడం జరిగిందన్నారు. అప్పు చేసి హామీలను నెరవేర్చే కంటే, సంపద సృష్టించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రధాన ఉద్దేశం అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థికపరమైన క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న ఈ కార్యక్రమాలకు ప్రజలు అండదండలు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఉచిత ఇసుక విధానం వలన భవన నిర్మాణ కార్మికులు, అన్న క్యాంటీన్లు నిర్వహణ కారణంగా వివిధ బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు, పరిశ్రమల అభివృద్ధి వలన వ్యాపార వేత్తలు, చెత్త పన్ను నిర్మూలన వలన ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ అభివృద్ధి ఫలాలను చూసి ఓర్వలేని గత ప్రభుత్వ నాయకులు ఈర్ష ద్వేషాలను వెళ్ళగక్కుతూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రభుత్వమే భరాయిస్తుందని విద్యుత్ చార్జీలను పెంచబోమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ఎవరు పోస్ట్ చేసిన లేదా షేర్ అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ లబ్ధిదారులు దీపం పథకం– 2లో భాగంగా మొదటి ఉచిత సిలిండరు పొందుటకు 31 మార్చి 2025 తేది వరకు, రెండవ %ూా+% వంటగ్యాస్ సిలిండరు 31 జూలై 2025, మూడోవ %ూా+% వంటగ్యాస్ సిలిండరు 30నవంబరు 2025 తేదీ లోపు బుకింగ్ చేసుకుని గ్యాస్ సిలిండరు డెలివరి పొందుటకు సమయం ఉన్నదని, లబ్ధిదారులు ఎవ్వరూ ఏవిధమైన ఆందోళనకు గురి కానవసరం లేదని, లబ్ధిదారుని ఆధార్ నెంబరుతో అనుసంధానమైన గ్యాస్ కనెక్షన్ కార్డుకు వారి యొక్క %జుఖజ% నమోదు మరియు బ్యాంకు అక్కౌంట్ లింకు చేయబడాలని, గ్యాస్ సిలిండర్ పొందే సమయంలో లబ్ధిదారులు గ్యాస్ కంపెనీ వారికీ గ్యాస్ ధర చెల్లించాలని, చెల్లించిన తదుపరి లబ్దిదారుకు 48 గంటలలోపు పనిదినాలలో ప్రభుత్వం నుండి సబ్సిడీ సొమ్ము బ్యాంకుఖాతాకు నేరుగా జమ అగునని, సబ్సిడీ చెల్లింపు గురించి ఆధార్ నంబర్కు లింకు అయిన లబ్దిదారుల మొబైల్ నంబర్కు %ూమీ% పంపబడుతుందన్నారు. భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఉంటే, వాటి పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ "1967"ని ఫోన్ చేయడం ద్వారా మరియు %ూ+=ూ%(గ్రీవేన్సు) ద్వారా పరిష్కారం పొందవచ్చునని, ఈ అవకాశాన్ని లబ్దిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డిఓ కృష్ణ నాయక్, స్థానిక నాయకులు కాశి నవీన్ కుమార్, బుడ్డిగ రాధా, యిన్నమూరి దీపు, నిమ్మలపూడి గోవింద్, సప్పా వెంకట రమణ, కడలి రామకృష్ణ, దాస్యం ప్రసాద్, పెంటపాటి సుభాష్, చాపల చిన్న రాజు, ముద్రగడ జయరామ్, గొర్రెల రమణి తదితరులు పాల్గొన్నారు.

## 2024 డిసెంబర్ 4న విజయవాడలో జరుగు "ప్రజా హక్కుల సభ"ను జయప్రదం చేయండి!

### సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ పిలుపు

ప్రజాభూమి ఏలేశ్వరం

మతతత్వ రాజకీయాలు చేస్తున్న ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వాన్ని నిలదీయండి! గత ఎన్నికలలో ఎన్.డి.ఏ కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2024 డిసెంబర్ 4 న సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగు "ప్రజా హక్కుల సభ"ను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ పిఠాపురం నియోజకవర్గం సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ పార్టీ కార్యకర్తల సమావేశం ది.31.10.2024న మండల కేంద్రమైన కొత్తపల్లిలో పార్టీ జిల్లాకమిటీ సభ్యులు, మహిళా సంఘం (ఐప్వా) జిల్లా అధ్యక్షురాలు శీలం అప్పలరాజు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి. బంగార్రావు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్.డి.ఏ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతతత్వ రాజకీయాలను కొనసాగిస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రాధాన్యత పేరుతో ఆర్.ఎస్.ఎస్ సభ్యుల్ని కీలకమైన ఉన్నత పదవుల్లో నింపడానికి ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. దేశంలో ఉన్నత చదువులు చదివిన యువతతో ప్రభుత్వరంగ సంస్థలలో వున్న ఖాళీలను భర్తీ చేసి, నిరుద్యోగాన్ని నిర్మూలించవలసిన ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తూ నిరుద్యోగాన్ని పెంచిపోసిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన "సూపర్ సిక్స్" లాంటి హామీలను, రోడ్లు, ఇతర మౌలిక అవసరాలను తీర్చకుండ, ప్రజల దృష్టిని మళ్లించడానికి తిరుపతి లడ్డు, సనాతన ధర్మం అని మతతత్వ రాజకీయాలను సృష్టించిందని విమర్శించారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా వరదలతో తన నియోజకవర్గంలో వ్యవసాయం నీట మునిగి రైతాంగం తీవ్రంగా నష్టపోతే, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఒక్కరోజు చుట్టం చూపు పర్యటన చేసి, నష్టపోయిన వారికి విధమైన నష్ట నివారణ చర్యలు చేపట్టకుండా వెళ్లిపోవడం నియోజకవర్గంపై ఆయనకు ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థం అవుతుందని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతతత్వ రాజకీయాలకు నిరసనగా భారత రాజ్యాంగం కల్పించిన ప్రజల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 4న విజయవాడలో జరుగు "ప్రజా హక్కుల సభ"లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.



మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శీలం అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యావసర వస్తువులతో పాటు నిర్మాణ రంగ మెటీరియల్ కూడ విపరీతంగా పెరిగి పోవడంతో సామాన్యులు సొంత ఇంటిని నిర్మించుకునే స్థాయిలో లేరని, ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలం కేటాయించి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, కొత్తగా పెళ్ళైన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డులు ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజులు పూర్తిగా పని కల్పించాలని, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, 18 సంవత్సరాల దాటిన ప్రతి మహిళకు 1500 రూపాయలు ఇవ్వాలని, గ్యాస్ ఏజెన్సీల గోడౌన్ల వద్దే డబ్బులు చెల్లించకుండానే ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల పరిష్కారానికై, భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగం కల్పించిన ప్రజా హక్కులను కాపాడుకొనుటకై 2024 డిసెంబర్ 4న రాష్ట్ర రాజధాని విజయవాడలో జరుగు "ప్రజా హక్కుల సభ"లో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం "ప్రజా హక్కుల సభ" కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గొడుగు సత్యనారాయణ, జిల్లా నాయకులు పి.ఏసురత్నం, మండల నాయకులు లోవకుమారి, సోనీ, రాంబాబు, రాజు, బొందు రాజేష్, రాజేశ్వరి, ప్రమీల, లక్ష్మీ, చిట్టియ్య, జగన్నాథం, కమలాకర్, వినోద్ మరియు కోనపాపపేట, మూలపేట, ఉప్పాడ, కొత్తపల్లి, ఎండపల్లి, పిఠాపురం, కందరాడ తదితర గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.



## విశ్రాంత జీవితం ఆనందంగా గడపాలి

ప్రజాభూమి, కాకినాడ

: బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేస్తున్న అసిస్టెంట్ క్లర్క్ విశ్రాంత జీవితం ఆనందంగా గడపాలని కాకినాడ డిపో మేనేజర్ మనోహర్ అన్నారు.పదవీ విరమణ చేసిన డిపో అసిస్టెంట్ క్లర్క్ పి. రఘునాథ్ అభినందన సభ గురువారం డిపోలో జరిగినది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రఘునాథ్ ను ఘనంగా సత్కరించినారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ టి. బాలకృష్ణ, స్టేషన్ మేనేజర్ వి. శ్రీనివాస్,పిఆర్ఓ సిహెచ్.వెంకట రాజు యూనియన్ నాయకులు, పదవి విరమణ చేసే వారి కుటుంబ సభ్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.తా ప్రతిజ్ఞ ఆ విద్యాలయ ఇంచార్జి ప్రిన్సిపాల్ అయిన శ్రీ కె రామకృష్ణయ్య, పిజిటి ఇంగ్లీషు మరియు ఎన్ సి సి ఆఫీసర్ సనపల సత్యనారాయణ గారు మరియు తదితర విద్యాలయ సిబ్బంది ద్వారా చేయబడినది. తదదనంతరం యూనిటీ రన్ అనే కార్యక్రమం నిర్వహించటం మరియు ఉపన్యాసం ఇవ్వడం జరిగినది. ముఖ్యంగా చెప్పవలసింది ఏంటంటే నవోదయ విద్యాలయాలు దీపావళి సందర్భంగా విద్యార్థులందరికీ సెలవు ప్రకటించడం జరిగినది అయినప్పటికీ దేశభక్తి పెంపొందించే నిమిత్తం మరియు ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జ్ఞాపకార్థం ఆయన దేశానికి చేసిన కృషి గుర్తుచేసే నిమిత్తం ఈ కార్యక్రమం అతి కొద్దిమంది తో చక్కగా నిర్వహించడం జరిగినది అని ఆ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపాల్ గారు అయిన శ్రీ కె రామకృష్ణయ్య గారు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షుడుగా భూమన ప్రమాణ స్వీకార మహోత్సవం..!

### -నవంబర్ 3న తిరుపతిలో భారీ బహిరంగ సభ

### -ఏర్పాట్లను పర్యవేక్షించిన ముఖ్య నేతలు -భూమనతో కలిసి చెవిరెడ్డి సభా స్థలి పరిశీలన

ప్రజా భూమి, చంద్రగిరి:



ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా భూమన కరుణాకర్ రెడ్డిని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించడం విధితమే. ఈ మేరకు ఆయన నవంబర్ 3వ తేదీన పదవీ బాధ్యతల స్వీకారం చేయనున్నారు. తిరుపతి సమీపంలోని 150 అడుగుల జాతీయ రహదారికి ఆనుకుని బహిరంగ స్థలంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం జిల్లా పార్టీ నూతన అధ్యక్షుడు భూమనతో పాటు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్థానిక పార్టీ నేతలతో కలిసి సభాస్థలిని పరిశీలన చేశారు.

**పార్టీ నేతలు, కార్యకర్తలు తరలి రండి..**

ఈనెల 3వ తేదీన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడిగా భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో జిల్లా నలుమూలల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పంచాయతీ నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పూతలపట్టు - నాయుడు పేట జాతీయ రహదారికి ఆనుకొని సదరన్ స్పైస్ హోటల్ సమీపంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు జరిగే భారీ బహిరంగ సభను విజయ వంతం చేయాలని చెవిరెడ్డి కోరారు.

## దీపం పథకం ను ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి

ప్రజా భూమి, రామచంద్రపురం



రామచంద్రపురం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమల రెడ్డి శుక్రవారం మండలంలోని కుప్పంబాదూరు గ్రామం లో దీపం పథకాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ లో చెప్పిన విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దీపం పథకం ద్వారా మహిళలకు ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగాకూటమి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో మహిళలకు మొండి చేయి చూపారని, మహిళలు అభివృద్ధి చెందాలంటే ఒక తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రోడ్లు పట్టించుకోని పాపాన పోలేదు. ఇప్పుడు మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రగిరి ఎమ్మెల్యే నాని కృషితో ప్రధాన రహదారి పూర్తి చేయగలగామని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్ర అభివృద్ధికి నిరుద్యోగుల జీవనోపాధి కొరకు ఇతర దేశాల పరిశ్రమల వేత్తలతోకలసిఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి జరగాలంటే ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు జనార్ధన్ చౌదరి, చిన్నబాబు ,మాజీ ఎంపీపీ తానికొండ కేశవులు నాయుడు, కొట్టే నరసింహారెడ్డి, లెక్కల సురేంద్ర నాయుడు, బి కోటీశ్వర రెడ్డి,ధనంజయులు రాయలు,మధు అధికారులు తాసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో శారద, ఎంఈఓ మార్కండేయులు నాయుడు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణవేణి, డిటి అన్వర్ భాష పంచాయతీ కార్యదర్శులు హరిత, చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇంట ఘనంగా ఆయుధ పూజ..!

### -వాహన పూజలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజాభూమి , తిరుపతి రూరల్



చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంట ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి తుమ్మలగుంట గ్రామంలోని ఆయన ఇంటి దగ్గర అన్ని వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టారు. తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులంతా వాహన పూజలో పాల్గొని టపాకాయలు పేల్చుతూ సందడి చేశారు. చెవిరెడ్డి ఇంట జరిగిన ఆయుధ పూజకు కుటుంబ సభ్యులతో పాటు సమీప బంధువులు హాజరై సందడి చేశారు. అంతకు ముందు వేద పాఠశాల పిల్లలచేత చెవిరెడ్డి టపాకాయలు కాల్పించి దీపావళి సంబరాలు చేసుకున్నారు.



## రైలు కింద పడి వ్యక్తి మృతి

ప్రజాభూమి, హిందూపురంటౌన్

పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గురువారం రాత్రి రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు మడకశిరాకు చెందిన రాజు (30) రైలు ఎక్కబోయి కాలు జారి రైలు కింద పడి మృతి చెందాడు. దీనిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా అసుపత్రికి తరలించారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు టిప్పర్లు సీజ్

### కేసు నమోదు చేసిన ఒంటిమిట్ట ఎస్సై శివప్రసాద్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలం మంటపంపల్లి సమీపంలో శుక్రవారం నాడు అక్రమంగా ఇసుకలోడుతో తరలి వెళ్తున్న నాలుగు టిప్పర్లను ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ఎస్ఐ శివప్రసాద్ సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది నిరు పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఉచిత ఇసుక అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో వసతి గృహాలకు అందించాల్సిన ఇసుకను అక్రమంగా ఇతర ప్రాంతాలకు టిప్పర్ల ద్వారా స్వలాభం కొరకు కొందరు రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్ల స్వార్థంతో తరలిస్తుండగా ఎస్ఐ శివప్రసాద్ గమనించి దాడులు నిర్వహించి సీజ్ చేయడం జరిగింది నాలుగు టిప్పర్లపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## మహిళల జీవితాలలో వెలుగులు నింపటానికే దీపం-2పథకం: ఎమ్మెల్యే పులివర్తి నాని..!

### మహిళలకు దీపం-2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీకార్యక్రమం..

ప్రజా భూమి,చంద్రగిరి:

మహిళల జీవితాలలో వెలుగులు నింపటానికి దీపం...2 పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. పాకాల మండలం, దామలచెరువు పంచాయితీలో తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే నాని దీపం -2 మొదటి ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ కి పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాల నడుమనాయకులు, మహిళలు,యువత సభ వేదిక వరకు ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభా వేదిక వద్ద ప్రజల నుండి ఎమ్మెల్యే నాని వినతులు స్వీకరించారు. అనంతరం సభను ఉద్దేశించి ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉమ్మడి మేనిఫెస్టో "సూపర్ సిక్స్" పథకంలో పొందుపరిచిన విధంగా మహిళలకు మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం శ్రీకాకుళంలో శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగా



చంద్రగిరి నియోజకవర్గంలో కూడా సిలిండర్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో సుమారు 66 వేల మంది లబ్ధిదారులకు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఒక్కొక్కటిగా ప్రజలకు అందిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అప్పుల కుంపటిని మిగిల్చిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. ఎవరికి ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలలో విడతల వారీగా అమలు చేయడానికి పూనుకున్నదని గుర్తు చేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని నిత్యం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు.



పాకాల మండలంలో సుమారు 16 వేల 126 మంది లబ్ధిదారులకు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ చేయడం జరుగుతుందనివివరించారు. సంవత్సరంలో మూడు విడతల్లో లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. శ్రీకాకుళం లోని ఇచ్చాపురం నుండి కుప్పం వరకు రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ నాడు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తున్నట్లు పేర్కన్నరు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పైన లబ్ధిదారుల నుండి ఎటువంటి ఫిర్యాదు వచ్చినా సంబంధిత వారిపైకఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టరు తెలిపారు. కొంతమంది మహిళలకు ఉచిత సిలిండర్ లను ఎమ్మెల్యేతో కలిసి జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం గ్యాస్ సరఫరా వాహనాలను జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, యువత, మహిళలు, ఉచిత సిలిండర్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో అట్ట హాసంగా నరక చతుర్ధశి వేడుకలు..!

### -ప్రత్యేక ఆకర్షణగా టపాసుల నరకాసురుని దహనం..

### -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి..

ప్రజా భూమి, చంద్రగిరి:

టపాకాయల మోత... రంగు రంగుల వెలుగుతో మిరుమిట్లు గొలిపేలా కాంతులు... వేలాది మంది చూస్తుండగా అతి పెద్ద నరకాసురుని ప్రతిమను దగ్ధం చేయడంతో తుమ్మలగుంట లోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నరక చతుర్ధశి వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. శ్రీ కల్యాణ వెంకన్న ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో 52 రకాలతో కూడిన లక్ష 72 వేల టపాసులతో తయారు చేసిన నరకారుసుర ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 15 అడుగుల ఎత్తు, 5 అడుగుల వెడల్పుతో తమిళ నాడు రాష్ట్రం శివకాశి నుంచి ప్రత్యేకంగా తయారు చేసిన టపాకాయలతో రూపు దిద్దుకున్న నరకాసురుని ప్రతిమను నిపుణులైన 7 మంది కార్మికులు, 7 రోజుల పాటు శ్రమించి తయారు చేశారు. ముందుగా పూజలు నిర్వహించిన తర్వాత నరకాసుర ప్రతిమ దహన కార్యక్రమాన్ని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దీపం ముట్టించి ప్రారంభించారు. దాదాపు అర్ధ గంటకు పైగా ప్రతిమలోని లక్షలాది టపాసులు వివిధ రకాలైన శబ్ధాలు, వింత గొలిపే కాంతులతో అందరిని అలరించాయి. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది జనం తరలివచ్చారు.





**చెడుపై మంచి విజయానికి ప్రతీక...**

చెడుపై మంచి విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను ప్రపంచవ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆలయం నిర్మించిన నాటి నుంచి ఏటా దీపావళి వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది ప్రత్యేకంగా 15 అడుగుల ఎత్తు, 5 అడుగుల వెడల్పుతో భారీ నరకాసుర ప్రతిమను తయారు చేశామని, అందులో 1.72 లక్షల టపాసులను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

## కొవ్వొత్తుల వెలుగుతో పోలీసు అమరవీరులకు జోహార్లు

### ఘనంగా నివాళులర్పించిన జిల్లా పోలీసు యంత్రాంగం

ప్రజాభూమి, అనంతపురము



విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ప్రదర్శనతో జిల్లా పోలీసు యంత్రాంగం ఘనంగా నివాళులర్పించింది. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు మేరకు... పోలీసు అమరవీరుల సంస్మరణ ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక క్లాక్ టవర్ వద్ద ప్రారంభమై సుభాష్ రోడ్డు మీదుగా సప్తగిరి కూడలికి చేరుకుని అక్కడ ఉన్న పోలీసు అమర వీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా మాట్లాడుతూ, రాష్ట్ర డిజిపి, రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ




ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన మా పోలీస్ అమరవీరులకు నివాళులర్పించామన్నారు. అక్టోబర్ 21వ తేదీ నుంచి జిల్లాలో అమర వీరుల స్మారకోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా... జిల్లా వ్యాప్తంగా ఓపెన్ హౌస్, రక్తదాన శిబిరాలు, వ్యాస రచన పోటీలు, ఉచిత వైద్య శిబిరాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాముడు, ఆర్ ఎస్ ఐ మగ్బుల్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కడియపులంక లో సంచలనం రేపుతున్న వివాహిత గ్యాంగ్ రేప్....

### మహిళా కూలీల రక్షణ పై నీలి నీడలు....

తూర్పుగోదావరి జిల్లా కడియపులంక పూల నర్సరీలో వివాహిత గ్యాంగ్ రేప్.. హత్య.. సంచలనంగా మారింది. మద్యం మత్తులో నలుగురు యువకులు ఒడిగట్టిన అగాయిత్యం నిండు కుటుంబంలో తీరని ఆవేదన మిగిల్చింది. వందల మంది మహిళా కూలీల మానాలకు భద్రత ఏమిటని ప్రశ్నిస్తోంది.. మద్యం మత్తులో కూలి చేసి ఇంటికొస్తున్న వంటరి మహిళను నిర్మానుష్య ప్రదేశానికి లాక్కెళ్ళి అత్యాచారానికి పాల్పడడంతోపాటు ఆమె మెడ విరిచి వేధింపులకు పాల్పడి హత మార్చారు మృతదేహాన్ని కాలువలోకి విసిరేశారు. సభ్య సమాజం తలదించుకునేలా చేసిన ఈ సామూహిక అత్యాచారం.. హత్య.. పోలీసుల్ని నివ్వెరపరిచింది.

తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన రౌతు కస్తూరి(42) గత నెల 15 న కూలి పనికి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఆమె భర్త పాపారావు భార్య అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు .ఈనెల 17న ఆమె మృతదేహం కోనసీమ జిల్లా చొప్పెల్ల లాకుల వద్ద లభించింది. వ్యవస్థగా మృతదేహం కాలవలో లభించడంతో అనుమానించిన పోలీసులు అప్పట్లో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపగా



భయంకరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఆమె అత్యాచారానికి గురై హత్య చేయబడినట్లుగా గుర్తించారు. మహిళ అదృశ్యమైన కడియపులంక నర్సరీ ప్రాంతంలో పరిసరాలలో సీసీ కెమెరాలు గమనించగా ఆమె కూలి పనికి వెళ్లి తిరిగి వస్తుండగా పలు దృశ్యాలు సిసి పుటేజీల్లో లభించాయి. పోలీసులు లోతుగా పరిశీలించి ఆ ప్రాంతంలో పనిచేసే నలుగురు యువకులను పట్టుకుని తమదైన శైలిలో ఆరా తీయగా ఆమెను అత్యాచారం చేసి హత్య చేసినట్లు నలుగురు నిందితులు ఒప్పుకున్నారు. ఈ విషయాన్ని రాజమహేంద్రవరం దక్షిణ మండల డీఎస్పీ భవ్య కిషోర్ నిర్ధారించారు . బుర్రిలంకకు చెందిన దేవర యేసు, వెలుబుడి ప్రవీణ్, లోకి జయ ప్రసాద్ ,పొట్టిలంక గ్రామానికి చెందిన దాసరి సురేష్ లను నిందితులుగా పోలీసులు గుర్తించారు. నిందితులను పోలీసులు అరెస్టు చేయడంతో పాటు జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. ఆ నలుగురిపై రౌడీ షీట్స్ కూడా తెరిచినట్లు తెలుస్తామని డిఎస్పి భవ్య కిషోర్ వెల్లడించారు. ఇదిలా ఉండగా నిందితులను కఠినంగా శిక్షించాలని పలువురు నర్సరీ రైతులు కోరుతున్నారు. గంజాయి, మద్యం, పేకాట వంటి జూదం మత్తులో యువత పెడద్రోవ పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .

**కడియం లో విస్తరిస్తున్న మాయ జూదం...**

ప్రశాంతతకు నిలయమైన కడియం మండలంలో నేర సామ్రాజ్యం విస్తరిస్తోంది. వివాహిత గ్యాంగ్ రేప్ మండలాన్ని ఉలికిపాటుకు గురిచేసింది. మండలంలో గంజాయి, మద్యం ,పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాల జాడ పెరుగుతోంది. విద్యార్థి దశ నుండి యువత గంజాయి, మద్యం మత్తుకు బానిసగా మారుతుంది. తాజాగా జరిగిన హత్య అత్యాచార ఉదంతంలో నిందితులు నలుగురు పెద్దగా వయసులేని యువకులే. ఇక్కడ 90% కష్టపడి పనిచేసే రైతులు, రైతు కూలీలు ఎక్కువ. అటువంటి ప్రదేశంలో భయానకమైన నేరాలు ఉనికిలోకి రావడంతో బెంబేలెత్తుతున్నారు.

ప్రజాభూమి



# వికసిత భారత్ లక్ష్యంగా బిజెపి సభ్యత్వం

## - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



వికసిత భారత్ లక్ష్యంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్టు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మిరెడ్డి లక్ష్మారెడ్డికి క్రియాశీలక సభ్యత్వం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేంపల్లి అన్ని ప్రాంతాల్లో తిరిగి ఆన్లైన్ ద్వారా నరేంద్ర మోడీ అభిమానులకు బిజెపి సభ్యత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఆరు సంవత్సరములకు ఓసారి భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం నమోదు జరుగుతుందని అన్నారు. ఇప్పటికే 15వేల మందికి సభ్యత్వం ఇవ్వడం జరిగిందని అన్నారు. నరేంద్ర మోడీ 2047 నిక్షిత్ భారత్ లక్ష్యంగా పని చేస్తున్న సందర్భంగా అధిక సంఖ్యలో మనమందరం సభ్యత్వం తీసుకొని మద్దతు ఇవ్వాలని వారు కోరారు. 45 రోజుల్లో 24 లక్షల మంది చేయడం జరిగిందని మరో 25 లక్షల మందిని సభ్యులుగా చేర్చడమే లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, మండల శాఖ అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, కటిక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకు కృషి చేద్దాం

## - బల్లారపు రామాంజనేయులు

ప్రజాభూమివేంపల్లె




కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేద్దామని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు పిలుపు నిచ్చారు. ఏఐటియూసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ కార్మిక వర్గానికి అండగా, వీరి హక్కుల సాధనకు ఏఐటియూసి నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి 44 కార్మిక చట్టాలను సాధించిన చరిత్ర ఏఐటియూసి దేనన్నారు. నేటి పాలకులు ఆ కార్మిక చట్టాలను తూట్లు పొడిచి లేబర్ కోడ్ లు తీసుకొచ్చారని, ఇవి కార్మిక వర్గాలను బానిసలుగా మార్చే విధంగా ఉన్నాయన్నారు. వీటి రద్దు కోసం ఏఐటియూసి పోరాడుతున్నట్లు వెల్లడించారు. మండల అధ్యక్షుడు దస్తగిరి, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, కోశాధికారి నాగేశ్వరరావు, సిద్దయ్య, కిట్టయ్య, చలపతి, సుబ్బారావు, రవి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహిత ఆత్మహత్య

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో నవ్యశ్రీ (21) అనే వివాహిత ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బంధువుల కథనం మేరకు పులివెందుల పట్టణం శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న మహేష్ కుమార్ అనే వ్యక్తి స్టేట్ బ్యాంక్ లో అటెండర్ గా విధులు నిర్వ హిస్తున్నాడు. అతనికి సత్యసాయి జిల్లా తలుపుల చెందిన నవ్య శ్రీ తో దాదాపు 16 నెలల క్రిందట వివాహమైంది,అయితే మహేష్ కుమార్ ఉద్యోగా నికి వెళ్లడంతో ఎవరూ లేని సమయం చూసి నవ్య శ్రీ చీరతో ఉరి వేసుకుని మృతి చెందింది. మధ్యాహ్నం భోజనానికి వచ్చిన మహేష్ ఎంతసేపు తలు పు కొట్టిన డోర్ తీయకపోవడంతో ఇతరుల సహాయంతో తలుపులు పగలగొట్టి ఇంట్లో ప్రవేశించారు. అయితే అప్పటికే నవ్య శ్రీ ఉరి వేసుకుని మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై నారాయణ సంఘటనా స్థలా నికి చేరుకునే మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమా ర్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నవ్య శ్రీ మృతికి కుటుంబ కలహాలా ? మరొక కారణమా?విచారణలో తేలనుంది.

# ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణార్పణ చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు

## మున్సిపల్ చైర్మన్ డా వరప్రసాద్

ప్రజాభూమి పులివెందుల టౌన్



ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని మున్సిపల్ చైర్మన్ డా,వరప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయన మున్సిపల్ కమిషనర్ రాముడు తో కలిసి పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర జీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమే ఈనాడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని, పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు కార్నపల్లె కిషోర్,ఖాదర్ బాషా, కో ఆప్షన్ మెంబెర్ చంద్రమౌళి, వైకాపా నాయకులు డేనియల్ మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుందాం

ప్రజాభూమి పులివెందుల టౌన్



ప్రతి ఒక్కరూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకోవాలని ఆవోప అధ్యక్షుడు మేడా దినేష్ కుమార్, అధ్యక్షులు సాయి లు అన్నారు. గురువారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని పూల అంగళ్ళ సమీపంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి అవోపా ఆధ్వర్యంలో పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు జాతికి చేసిన సేవలు మరువరానివన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సురేంద్ర, మాజీ అధ్యక్షుడు మహేష్ సెక్రటరీ శబరి,ట్రెజరర్ మహేష్, సభ్యులు భార్గవ్, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కడప, గిద్దలూరు రైల్వే లైన్ ను ఏర్పాటు చేయాలి

## అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు.

ప్రజాభూమి పోరుమామిళ్ల



కడప నుండి గిద్దలూరుకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేసిన వరల్డ్ అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు .ఆయన మాట్లాడుతూ కడప నుండి గిద్దలూరు కు రైల్వే లైను ఏర్పాటు చేస్తే అటు విజయవాడకు ఇటు చెన్నైకి హైదరాబాద్ నగరం నకు పోవుటకు ప్రజలకు చాలా సౌకర్యంగా ఉంటుంది. కడప నుండి గిద్దలూరు కు కేవలం 120 కిలోమీటర్లు మాత్రమే ఉంది అందువలన ప్రభుత్వం ఆలోచన చేసి మూడు రాష్ట్రాలకు ప్రజలు పోవుటకు చాలా అవసరం గతంలో ఒకసారి సర్వే కూడా జరిగిందని ప్రభుత్వం దృష్టి పెట్టి మూడు రాష్ట్రాలకు ఎంతగానో ఉపయోగపరంగా ఉంటుంది మరియు రవాణా సౌకర్యం కూడా ఆదాయం పెరుగుటకు వీలు కలుగుతుంది దీనిపైన ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవుటకు మా తరుపున రిప్రెంటేషన్ తయారు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు దృష్టికి తీసుకుపోవటకు మా వంతు ప్రయత్నం చేస్తున్నాం . ప్రభుత్వం వారు వెంటనే దీని పైన దృష్టి పెట్టి. కడప నుండి గిద్దలూరు రైల్వే లైన్ కొరకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేయడం కొరకు ప్రయత్నం చేయాలని కడప జిల్లా ఎంపీకి రైల్వే సెంట్రల్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ కి . రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి. అంబేద్కర్ సేన రాష్ట్ర శాఖ తరపున లెటర్ ద్వారా రిప్రెటేషన్ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ,(వరల్డ్) అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల ప్రసాదరావు కోరారు.

# రైతుల గురించి మాట్లాడే అర్హత టిడిపి ప్రభుత్వానికి లేదు

## వ్యవసాయం దండగన్న చంద్రబాబు రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నాడు

ప్రజాభూమి పులివెందుల టౌన్




రైతుల గురించి మాట్లాడే అర్హత తెలుగుదేశం ప్రభుత్వానికి గాని చంద్రబాబు నాయుడుకు లేదని రాష్ట్ర నూరు భాష సంఘ చైర్మన్ ఓ. రసూల్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కంచర్ల సర్వోత్తమ్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. వ్యవసాయమే దండగ అన్న చంద్రబాబు నాయుడు రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు. రుణమాఫీ అని రైతులను నట్టేట చంద్రబాబునాయుడు ముంచారన్నారు. ఉచిత కరెంటు గురించి గతంలో అవహేళన చేసిన చంద్రబాబు లైలపై బట్టలు ఆరవేసుకోవాలని హేళన చేయడం జరిగిందన్నారు. దీపావళికి అన్ని వస్తువులు తగ్గిస్తూ ఉంటే చంద్రబాబు నాయుడు దీపావళి దమాకగా కరెంటు బిల్లులు పెంచడం జరిగిందన్నారు. 2011 2012 2012 2013 సంవత్సరాలలో రైతులకు ఇన్సూరెన్స్ ఇవ్వకుంటే జగన్మోహన్ రెడ్డి 2017 లో హైదరాబాద్ ఇన్సూరెన్స్ కంపెనీ వారితో మాట్లాడి అక్కడ ధర్నా చేసి రైతులకు 40% ఇన్సూరెన్స్ ఇప్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కే దక్కింది అన్నారు. 2019 2020లో జగన్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు ఇన్సూరెన్స్ ఇచ్చింది జగన్మోహన్ రెడ్డి కాదా, టిడిపి నాయకులకు కనిపించలేదా అన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ 2023 వరకు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి కాదన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు సకాలంలో జగన్ ప్రభుత్వం ఆదుకోవడం జరిగినది మీకు కనిపించలేదా అన్నారు. 2023 24 తరఫున 930 కోట్లు చెల్లించకుండా ఎగ్గొట్టిన కారణంగా వర్షాలకు నష్టపోయిన రైతులకు అందాల్సిన 13 85 కోట్లు పరిహారం ఆగిపోయింది నిజం కాదన్నారు. పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం రైతులకు కొన్ని కారణాల వలన ఇన్సూరెన్స్ ఆగిపోతే పాడా నిధుల నుండి రైతులను ఆదుకున్న ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఉనికి కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి పేర్లు చెప్పుకొని నీ స్వార్ధ రాజకీయం కోసం వాడుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఐదు శాతం పెండింగ్లో ఉన్న పనులను చంద్రబాబు నాయుడుకి చెప్పి నిధులు విడుదల చేసి పనులను పూర్తి చేయాలన్నారు. పులివెందుల వచ్చిన జగన్మోహన్ రెడ్డికి పులి రైతులు గిట్టుబాటు ధర లేదని మొర పెట్టుకోవడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు చంద్రబాబు ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి లేదని ప్రభుత్వం పై మండిపడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘం అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, నల్లచెరువు పల్లె మాజీ సర్పంచ్ వెంకటేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

# నేత్రదాతల కుటుంబం సభ్యుల దాతృత్వం వెల కట్టలేనిది

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల మునిసిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ వైయస్ ప్రమీలమ్మ కి ఆమె తల్లి, నేత్రదాత చవ్వా వేదామని జ్ఞాపిక అందజేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి. ఈ మధ్య కాలంలో చవ్వా వేదామని మరణించడం తో ఆమె కుమార్తె మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ వైయస్ ప్రమీలమ్మ, అల్లుడు మునిసిపల్ ఇన్ ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి లు నేత్రదానానికి అంగీకరించి స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో వేదామని కళ్ళు దానం చేయడం అభినందనీయం అని ఈ ప్రపంచాన్ని చూడలేక అవస్థలుపడుతున్న అంధుల కు చూపు రావాలి అంటే మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా మాత్రమే సాధ్యం అని అలాంటి బృహత్కార్యానికి సహకరిస్తున్న ప్రతి నేత్రదాత కుటుంబ సభ్యుల దాతృత్వం వెల కట్టలేనిది అని వైయస్ ప్రమీలమ్మ కి వైయస్ జగన్, కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మునిసిపల్ ఇన్ ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా జ్ఞాపిక అందజేసి కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఇలాంటి పుణ్య కార్యాన్ని నిర్వహిస్తున్న నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు, టెక్నీషియన్ హరీష్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకురాలు అనిత,రోడ్లు భవనాల శాఖ డి ఈ ఈ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఒక్కొక్కటిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న కూటమి ప్రభుత్వం

## తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉచిత గ్యాస్ సిలిండర్ లు

## దీపం-2 ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉచిత గ్యాస్ సిలిండర్లు కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ,పులివెందుల నియోజక వర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. శుక్రవారం స్థానిక నారాయణ పాఠ శాల సమీపంలో దీపం -2 ఉచిత గ్యాస్ పంపిణీ పథకాన్ని బీటెక్ రవి,ఆర్డీవో ప్రత్యూషలు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందన్నా రు. మహిళలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారులకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తామన్నారు. గ్యాస్ డెలివరీ అయిన 48 గంటలలో లబ్ధిదారుని ఖాతాలో 900 రూపాయల నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే డ్వాక్రా మహిళలకు 5 లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయలకు రుణాలు మంజూ రు చేయడం జరుగుతుందన్నారు. జనవరి నెల నుండి తల్లి వందనం కార్యక్రమంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ 15000 రూపాయలు విద్యార్థుల తల్లి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే 19 సంవత్సరాలు నిండిన మహిళలకు ఎన్నికల మేని ఫెస్టోలో చెప్పిన ప్రకారం నెలకు 1500 రూపాయ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే పట్టణంలోని అన్ని వార్డుల్లో డ్రైనేజ్,రోడ్లు పనులు పెండింగ్లో ఉన్నాయో గుర్తించి తనకు తెలియజేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో చర్చించి పనులు పూర్తి అయ్యేందుకు నిధులను మంజూరు చేయిస్తానని ఆయన కమిషనర్ రాముడుకు సూచించారు. అనంతరం నారాయణ పాఠశాల సమీపంలో పింఛన్ల పంపిణీ, గ్యాస్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నూర్ అహ్మద్, టిడిపి నాయకులు నల్లగారి భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి: కొవ్వొత్తుల ర్యాలీలో డీఎస్పీ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల ముగింపులో భాగంగా పులి వెందుల పోలీస్ ల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీని సీఐలు జీవన్ గంగా నాథ్ బాబు ,ట్రాఫిక్ సిఐ హాజీ వల్లి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీని డిఎస్పి మురళి నాయక్ ప్రారంభించారు. ఈ ర్యాలీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి పూలంగళ్ళ సర్కిల్ వరకు నిర్వహించారు. అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులు పెట్టి మౌనంపాటించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా పట్టణములో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం కూడా జరిగిందన్నారు. అమరులైన పోలీసుల ఆత్మ లు శాంతించాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించ డం జరిగింది అని ఆయన అన్నారు.

# నూతన గృహ ప్రవేశ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే ఆకేపాటి



ప్రజా భూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం మండలంలోని మాధవరం-1 గ్రామంలో వైఎస్ఆర్సీపీ నాయకుడు వెంకట్రామిరెడ్డి నూతనంగా నిర్మించి గృహ ప్రవేశ వేడుకలకు గురువారం వైఎస్ఆర్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా మైనార్టీసెల్ కార్యదర్శి వల్లిచాన్, ఎంపీటీసీ శివయ్య, సర్పంచ్ జానకిరామయ్య, మాజీ సర్పంచ్లు కె.వి. సుబ్బయ్య, మేకపాటి సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సీపీ మండల యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, పార్టీ నాయకులు కాశిరెడ్డి, అరవ నారాయణరెడ్డి, జానపాటి సుబ్బరాయుడు, పాల్గొన్నారు.

# నేషనల్ హైవే కమిటీ సభ్యులుగా ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



నేషనల్ హైవే కన్సల్టింగ్ కమిటీ సభ్యులుగా వైసీపీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్, లోక్ సభ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నియమితులయ్యా రు. ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చైర్మన్ గా వ్యవహరించే ఈ కమిటీ లో లోక్ సభ నుంచి 20మంది, రాజ్యసభ నుంచి ఏడుగురు సభ్యులను కేంద్రప్రభుత్వం నియమించింది.

# నాలుగో తేదీ సచివాలయ సిబ్బంది సమావేశం

ప్రజా భూమి ముద్దనూరు

మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఈనెల నాలుగో తేదీన సచివాలయ సిబ్బంది సమావేశం జరుగుతుందని ఎంపీడీవో ముకుంద రెడ్డి ఓ ప్రకటన పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం జరిగే ఈ సమావేశానికి సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జరిగే ఈ సమావేశంలో యువతకు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన కార్యక్రమం ఉంటుందని, సమావేశం అనంతరం సంబంధిత పంచాయతీలలో పంచాయతీ సిబ్బంది యువతకు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ జేఈ రమేష్ శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 33 కెవి విద్యుత్ లైన్ల వద్ద చెట్లు తొల గించు కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టణం లోని ఫైర్ స్టేషన్, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, శ్రీనివాస హాల్ రోడ్డు, జెండా మాను వీధి, రోటరీ పురం, ఉలిమెల్ల రోడ్డు అహోబిలాపురం, ముద్దనూరురోడ్డు, చెన్నారెడ్డికాలనీ, నగరిగుట్ట , చిన్నన్న రూములు తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు సహకరించాలని రమేష్ కోరారు.

## ఫింఛన్లు పంపిణీ చేసిన కౌన్సిలర్ విజయకుమార్

ప్రజాభూమి, తాడిపత్రి



స్థానిక నందలపాడులో కౌన్సిలర్ విజయకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫించన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కౌన్సిలర్ విజయకుమార్ మాట్లాడుతూ శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి సూచనల మేరకు తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం 5.30 గంటల నుంచి పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందన్నారు. నవంబర్ 1తారీఖున పెన్షన్ల పంపిణీలో భాగంగా తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలోని నందలపాడు లో 269 వృద్ధాప్య వితంతు పెన్షన్స్ 4000 రూపాయలు ప్రకారం, 55 వికలాంగుల పెన్షన్లులు 6000 రూపాయల ప్రకారం, 4 డిఎమ్ హెచ్ %ఐవీఎ% పెన్షన్స్ 15000 రూపాయల ప్రకారం మొత్తం 14,64,500 రూపాయలను 33వ వార్డులో పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ నారాయణస్వామి, భాను, శిల్ప, ప్రసన్న, రామయ్య, సుధాకర్, రామాంజినేయులు,ఇజ్రాయిల్, భాను పాల్గొన్నారు.

## నవోదయ లో దరఖాస్తుకు తుది గడువు పొడిగింపు

ప్రజా భూమి, లేపాక్షి

స్థానిక జవహర్ నవోదయ విద్యాలయలో 9 ,11 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అక్టోబర్ 31వ తేదీ నుండి నవంబర్ 9వ తేదీకి పొడిగించడం జరిగిందని ప్రిన్సిపల్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను తొమ్మిదవ తరగతి, 11 వ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు .ఉమ్మడి అనంతపురం జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 8వ తరగతి ,పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర కన్వీనర్ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ కు సన్మానం

ప్రజాభూమి,మడకశిర:



మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు టీటీడీ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ గుండుమాల తిప్పే స్వామి కు రాష్ట్ర కుంచిటిగ వక్కిలిగ సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే విధివిధానాలను నచ్చి టీటీడీలో చోటు కల్పించఅని కన్వీనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రొళ్ల మండల కన్వీనర్ దాసిరెడ్డిలతో పాటు స్థానిక టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

ప్రజాభూమి,మడకశిర



అమరాపురం మండలం విరుప సముద్రం గ్రామంలో శుక్రవారం నూతనంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి విగ్రహం ప్రతిష్టాపన నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,తెలుగుదేశం పార్టీ మడకశిర ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి కు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు వాల్మీకి కుల బాంధవులు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు

## పార్శిల్ కోసం ప్లాస్టిక్ ను వినియోగించరాదు

### -హెూటల్స్ నిర్వహణకు అనుమతులు తప్పని సరి

### -ఆహార భద్రత అధికారిణి తస్లీం

ప్రజాభూమి, హిందూపురంటౌన్

హెూటళ్లు, టిఫిన్ సెంటర్ల నిర్వహకులు పార్శిల్ కోసం ప్లాస్టిక్ వినియోగించరాదని, ఇలా ఉపయోగించడం వల్ల ప్లాస్టిక్ లో ఉండే హాని కరమైన రసాయనాలు ఆహారంలో కలిసిపోయి శరీరంలోకి ప్రవేశించి అనేక వ్యాధులకు కారణమవుతాయని జిల్లా ఆహార భద్రత అధికారి తస్లీమ్ పేర్కొన్నారు. దీని వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం కూడా ఉందన్నారు. శుక్రవారం ఆహార భద్రత అధికారులు పట్టణంలో పలు హెూటళ్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా విడి రోడ్డులో ఉన్న శ్రీనివాస టిఫిన్ సెంటర్, రాఘవేంద్ర టిఫిన్ కార్నర్ ను, అదే విధంగా పెనుకొండ రోడ్డులో ఉన్న ఎన్జీవో క్యాంటీన్, ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా ఉన్న వైశాలి హెూటళ్లను తనఖీ చేసి, అనుమతులు లేని వాటికి నోటీసులు జారీ చేశారు. అదే విధంగా పార్శిల్ కోసం ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ డబ్బాలను వినియోగించరాదని సూచించారు. వైశాలి హెూటల్ లో ఇడ్లీలను సీజ్ చేసి, హైదరాబాదు ల్యాబ్ కు పంపనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హెూటల్స్ నిర్వాహకులు తప్పని సరిగా ఆహార భద్రత శాఖ అనుమతులు తీసుకోవాలన్నారు. అనుమతులు లేని వాటిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆహార పదర్థాల తయారికి నా ణ్యమైన సరుకులను వాడాలన్నారు. నాణ్యత లోపిస్తే కేసులను నమోదు చేయడంతో పాటు చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. హెూటల్స్, టిఫిన్ సెంటర్ లోపల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఇడ్లీ తయారీ, ఆహార పదార్థాలపార్శిల్ కోసం ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ డబ్బాలను ఉపయోగించరాదన్నారు. దీని వల్ల చాలా ప్రమాదాలు ఉన్నాయన్నారు. దీని కోసం ప్రత్యేకంగా రూపొందించిన కంటైనర్ లను వాడాలన్నారు. నిబంధలను ఎవరు అతిక్రమించిన వారిపై కేసులను నమోదు చేయడంతో పాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆహార భద్రత శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం -మాట ఇస్తే నిలుపుకుంటాం..

### -ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీలో ఎంపీ పార్థసారథి

ప్రజాభూమి, హిందూపురం టౌన్





రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృత నిశ్చయంతో పనిచేస్తుందని హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే. పార్థసారథి పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలను అమలు చేసి తీరుతామని చెప్పారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో దీపం- 2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని ఎంపీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ, మాట ఇస్తే నిలుపుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అర్హత కలిగిన వారందరికీ ఏడాదికి ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు కు ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్న అన్నారు. ఇదే పేదల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రతిపక్షాలు అనవసరంగా గగ్గోలు పెడుతూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కేవలం దాచుకోవడం, దోచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకుని డెలివరీ అయిన 48 గంటల్లోపు వారి ఖాతాలకు మొత్తం డబ్బులు జమవుతుందన్నారు. ఇందులో ఎలాంటి అపోహలకు తావు లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో హిందూపురం నియోజకవర్గం అన్ని రంగాల్లో పురాభివృద్ధి సాధిస్తుందని ఎంపీ పేర్కొన్నారు. సామాజిక భద్రత పింఛన్లను సైతం పెంచి నేరుగా లబ్ధిదారికే ప్రతినెల 1వ తేదీనే అందజేస్తున్న ఘనత రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని హర్షధ్వానాల నడమ ఎంపీ పేర్కొన్నారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారులకు ఎంపీ తదితరులు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, పట్టణ టిడిపి అధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్, నాయకులు బేవిన హళ్లి ఆనంద్ కుమార్, హెచ్. ఎన్.రాము, రాఘవేంద్ర, తిరుపతయ్య, రామాంజి నమ్మ, అయూబ్, తహసిల్దార్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం

### గ్యాస్ సిలిండర్ పంపిణీలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

ప్రజాభూమి,మడకశిర:



ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే,టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమాల తిప్పేస్వామి పేర్కొన్నారు.శుక్రవారం మడకశిర పట్టణంలో గ్యాస్ వాహనాన్ని నడిపిఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ..దీపావళి కానుకగా ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు.మడకశిర నియోజకవర్గానికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించాలంటే రూ.21.30కోట్లు ప్రభుత్వం పై భారం పడుతుందన్నారు. మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో సంపద సృష్టించి ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పంతో ఉందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి అప్పుల పాలు చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అన్ని చెక్క దిద్ది నిరుద్యోగులకు ఉద్యోగాలు, అభివృద్ధి పనులు దశల వారీగా పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్లు మున్సిపల్ ప్రభుత్వ అధికారులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు,క్లస్టరు యూనిట్ బూత్ ఇన్చార్జులు, టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

ప్రజా భూమి రాప్తాడు



సీఎం చంద్రబాబు 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు చొప్పున ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు డీఎల్ డీఓ లాలితాబాయి, తహశీల్దార్ పి.విజయకుమారి తెలిపారు. దీపావళి కానుకగా మహిళా సేవలో దీపం-2 పథకాన్ని శుక్రవారం ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు, టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ, కన్వీనర్ పంపుకొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనాతో కలిసి ప్రారంభించారు. సీఎం చంద్రబాబుగా 1999లో దివం పథకాన్ని ప్రవేశపెట్టి ఎందరో మహిళల జీవితాల్లో వెలుగు నింపారన్నారు. మండల వ్యాప్తంగా 9528మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. గ్యాస్ బుకింగ్ చేసుకున్న 48 గంటల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమవుతుందన్నారు. అనంతరం ధర్మవరపు మురళి చేతుల మీదుగా సబ్సిడీ సిలిండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.విజయలక్ష్మి, సీఎస్డీటీ జ్యోతి, ఆదిత్య భారత్ గ్యాస్ పంపిణీ డీలర్ పిక్కిలి ఆదినారాయణ, సర్పంచులు సాకే తిరుపాలు, బండి ఉజ్జినప్ప, నరేష్ ,తెదేపా నాయకులు సాకే నారాయణస్వామి , బీరన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోతుకపల్లిలో ఘర్షణ

### -వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని మోతుకపల్లిలో ఇద్దరు యువకులు శుక్రవారం ఘర్షణ జరిగింది. ఈ సంఘటనలో రోహిత్ అనే వ్యక్తి తీవ్రగాయాల గురయ్యాడు. చందు అనే యువకుడు రోహిత్ చేతి పై కత్తితో దాడి చేయడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అయితే అప్పటికే దాడికి పాల్పడిన చందు పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఘర్షణకు గల వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని తీవ్రంగా గాయపడిన రోహిత్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దాడికి పాల్పడ్డ చందు కోసం గాలింపు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### -సీఐ శ్రీహర్ష

ప్రజాభూమి ,రాప్తాడు

వాహన చోదకులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సిఐ శ్రీ హర్ష సూచించారు . శుక్రవారం స్థానిక జాతీయ రహదారిపై వాహనాల తనిఖీని సి ఐ శ్రీహర్ష ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన తనిఖీ అనుమతులు రికార్డులు సరిగా లేని వాహన చోదకులకు జరిమానాలు విధించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , వాహన చోదకులు సీట్ బెల్ట్ ధరించాలని రోడ్డు భద్రతా నియమాలు పాటించి వారి గమ్యాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరికి సూచించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



## పోలవరం ఎత్తు తగ్గితే ప్రయోజనం శూన్యం

- ప్రాజెక్ట్ 45.72 మీటర్లు ఉంటేనే 195 టీఎంసీల నిల్వ
- 41.15 మీటర్లకు తగ్గిస్తే 115 టీఎంసీలకే పరిమితం
- పోలవరం విషయంలో మరోసారి చంద్రబాబు మోసం
- కేంద్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నా అభ్యంతరం చెప్పరా?
- ఎత్తు తగ్గించేది లేదని ప్రధాని మోదీతో ప్రకటన చేయించాలి
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. పోలవరం విషయంలో మరోసారి చంద్రబాబు మోసం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు 45.72 మీటర్లు ఉంటే సుమారు 195 టీఎంసీలు నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అలా కాకుండా ప్రాజెక్ట్ ఎత్తును 41.15 మీటర్లకు పరిమితం చేయడం వల్ల గరిష్టంగా 115 టీఎంసీలు మాత్రమే నిల్వ అవుతుందన్నారు. ఇదే జరిగితే పోలవరం వల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. ప్రాజెక్ట్ ఎత్తును తగ్గిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్నా ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడలేదన్నారు. రాయలసీమకు కృష్ణా జలాల కోసం గతంలో అనేక ఉద్యమాలు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్ట్ వల్ల నేరుగా రాయలసీమకు లబ్ధి కలగకపోయినా పరోక్షంగా ప్రయోజనం ఉంటుందన్నారు. శ్రీశైలం నుంచి కృష్ణా జలాలు నాగార్జున సాగర్‌కు వెళ్తున్నాయని, పోలవరం పూర్తయితే ఆ నీటిని రాయలసీమకు ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్‌ను విభజన చట్టంలో పెట్టారని, కేంద్రమే పూర్తి చేస్తామని చెప్పినా 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం తీసుకున్నారన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌ను చంద్రబాబు ఏటీఎంలా వాడుకున్నారని సాక్షాత్తూ ప్రధాని మోదీ వ్యాఖ్యానించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ విషయంలో గత ప్రభుత్వంపై అనేక విమర్శలు చేశారని, కానీ నేడు ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నా ఎందుకు అభ్యంతరం తెలపలేదని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీతో బీజేపీ భాగస్వామ్య పార్టీ అని, అదేవిధంగా కేంద్రంలోనూ భాగస్వామిగా ఉందన్నారు. తక్షణం పోలవరం ప్రాజెక్ట్‌ను 45.72 మీటర్లతోనే నిర్మిస్తామని ప్రధాని మోదీతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరోసారి కూటమి పార్టీలు, ప్రజాప్రతినిధులు రాష్ట్రానికి ద్రోహం చేసిన వారవుతారని అన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677